ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	ఎంబోస్డ్ బ్యాండ్	బోర్డర్ బ్యాండ్
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

తక్కువ లేదా మనీ ఆర్డరు పంపవలెను
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్ లైన్ బ్లాకులు సకాలంలో చేసిఇవ్వగలము
నమూనాలకు వ్రాయండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 2 :: సంచిక 281 | విజయవాడ, ఏప్రిల్ 16, 1962 సోమవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

నేపాల్ సేనతో ఏడుగంటలపాటు తిరుగుబాటుదారుల పోరు

ఇండియా సరిహద్దు నుంచి రెండున్నర మైళ్లలో జరిగిన సంఘర్షణలో ఇద్దరు సైనికుల మృతి

రాక్సాల్ (బీహార్). ఏప్రిల్ 15—

ఇండో-నేపాల్ సరిహద్దునుంచి రెండున్నర మైళ్ళదూరంలో నేపాల్ భూభాగంలోవున్న భిఖ్‌నాథారి అనేచోట కిందటి శుక్రవారంనాడు తిరుగుబాటుదారులకు, రాయల్ సైనికదళాలకు మధ్య జరిగిన పోరాటంలో ఇద్దరు సైనికులు మరణించారని, మరి పెక్కుమంది తీవ్రంగా గాయపడినారని ప్రముఖ నేపాలీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ మేఘరాజ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ ప్రకటించారు.

రాయల్ సైనికదళాలతో తిరుగుబాటుదారులు దాదాపు ఏడు గంటలపాటు భీషణ సమరం జరిపారని, చిట్టచివరకు తిరుగుబాటుదారులు ప్రభుత్వ సేనలను నిర్జించారని, వారు ఒక వైర్‌లెస్ సెట్‌ను, ఒక పిస్టల్‌ను, పదమూడు రైఫుల్స్‌ను స్వాధీనం చేసుకున్నారని ఆయన పత్రికా విలేకరులకు చెప్పారు.

గాయపడిన వారిలో ఒకరిని రాక్సాల్ ఆసుపత్రిలో చేర్చారు.

ఏప్రిల్ పదవ తేదీన ఇక్కడినుంచి యాభై మైళ్ళ దూరంలో వున్న నెం. 2 తూర్పు జిల్లాలోని బాన్‌గ్రింగ్ పోలీస్ స్టేషన్‌ను తిరుగుబాటు సేనలు వశపరచుకొన్నవనికూడా జయనగర్‌నుంచి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

ఆ సంఘర్షణలో ఇద్దరు ప్రభుత్వ సైనికులు చనిపోయారనికూడా నేపాలి కాంగ్రెసు వర్గాలు వెల్లడించాయి.

తిరుగుబాటు సేనలు ఖట్మండూకు అరవై మైళ్ళ దూరంలోవున్న సిందు విగర్ది ప్రాంతంలో పురోగమిస్తున్నవని ఈ వర్గాలు తెలియజేశాయి.

రామ్‌దాస్ జిల్లా నేపాలి కాంగ్రెసు వాలంటీర్లు రెండు పోలీసు స్టేషనులపై ఒక సబ్-జిల్లా కార్యాలయంపై ఇటీవల దాడి చేశారని కూడా వారు అన్నారు.

తూర్పు నేపాల్‌లో కల్లోల పరిస్థితి ఏర్పడిందని, నెం 3 తూర్పుజిల్లాలోను, ఓఖాల్‌ధాంగాలోను తిరుగుబాటుదారులు విజృంభించినారని ఈ వార్తలు తెల్పుతున్నాయి

"రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి"

పాక్ ప్రభుత్వానికి తూర్పు పాకిస్తాన్ ప్రముఖుల విజ్ఞప్తి

ఢాకా, ఏప్రిల్ 15— సాధారణ జీవితం గడుపుతూ అరెస్టుచేయబడిన యువకులను, విద్యార్థులను, విచారణ లేకుండా జైళ్ళలో పెట్టబడిన రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని తూర్పు పాకిస్తాన్‌కు చెందిన ఏడుగురు ప్రముఖ రాజకీయ వేత్తలు నిన్న తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

విజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేసిన వారిలో ఈ కింది వారున్నారు.

పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి శ్రీ హమీదుల్‌హక్ చౌధురి, తూర్పు పాకిస్తాన్ మాజీ మంత్రులు శ్రీయుతులు ఎన్. అమీన్, ఎ. రెహ్మాన్ ఖాన్, అబూ హస్సేన్ సర్కార్.

విద్యార్థుల దృఢవైఖరి

స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ ప్రిన్సిపాల్‌కు అందజేసిన విజ్ఞప్తి ప్రకారం తమ కోర్కెలను అధికారులు అంగీకరించేవరకు పరీక్షలకు హాజరు కాబోమని నిన్న పునరుద్ఘాటించారు.

తూర్పు జిల్లాలో ఒక పోలీసు స్టేషన్ కూడా తిరుగుబాటు సేనల వశమైనట్టు వార్త

"పరతంత్ర ప్రజల విముక్తి ప్రపంచశాంతికి ముఖ్యం"

వలస తత్వ నిర్మూలన వెంటనే జరగాలని శ్రీ కృశ్చెవ్ లేఖకు ప్రధాని నెహ్రూ జవాబు

మాస్కో, ఏప్రిల్ 14—

పరతంత్ర ప్రజల విమోచన, వలస తత్వ నిర్మూలన ప్రపంచ శాంతి స్థాపనకు అత్యవసరమని ప్రధాని నెహ్రూ సోవియెట్ ప్రధాని కృశ్చెవ్‌కు పంపిన సందేశంలో పేర్కొన్నారు.

ఇటీవల తనకు కృశ్చెవ్ పంపిన లేఖాంశాలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కూడా ప్రధాని నెహ్రూ ఈ సందర్భంలో పేర్కొన్నారని "టాస్" వార్తాసంస్థ నేడు తెలియజేసింది.

కొత్త ప్రభుత్వం ఏర్పాటు సందర్భంలో శ్రీ నెహ్రూను అభినందిస్తూ కృశ్చెవ్ పంపిన లేఖకు ఇది సమాధానం.

ప్రస్తుతం నిరాయుధీకరణ ప్రధానమైన సమస్య అని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

ఉభయదేశాలమధ్య స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందుతున్నందుకు కృశ్చెవ్‌తో పాటు శ్రీ నెహ్రూకూడా సంతృప్తి వ్యక్తపరచారు.

ప్రధాని డెబ్రీ రాజీనామా

కొత్త ప్రధానిగా పాంపిడోను నియమించినట్టు డిగోల్ ప్రకటన

పారిస్, ఏప్రిల్ 14 — ఎల్సీ భవనంలో నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో ఫ్రెంచి ప్రధాని డెబ్రీ తన మంత్రివర్గం రాజీనామాను ప్రెసిడెంట్ డిగోల్‌కు సమర్పించారు

జార్జెస్ పాంపిడోను కొత్త ప్రధానిగా నియమించినట్టు ప్రెసిడెంట్ డిగోల్ ప్రకటించారు.

పాంపిడో ప్రెసిడెంట్ డిగోల్‌కు సన్నిహిత మిత్రుడు. ఆయన ఇవాళ సాయంత్రం ప్రెసిడెంట్‌ను కలవనుకుంటారు.

అతి క్లిష్ట సమయంలో ప్రధాని డెబ్రీ దేశానికి అమోఘమైన సేవ చేశారని ప్రెసిడెంట్ డిగోల్ ప్రశంసించారు. ఫ్రెంచి ప్రధానిగా ఆయన మూడు సంవత్సరాలు పైగా పనిచేశారు.

శ్రీ వి. వి. గిరి

కేరళ గవర్నర్‌గా మరి అయిదేళ్ళు వుండవచ్చు

తిరువేంద్రం ఏప్రిల్ 14 — కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి మరి అయిదేళ్ళ వరకు పదవిలో వుంటారని ఉన్నతాధికారి ఒకరు నేడిక్కడ చెప్పారు.

శ్రీ గిరి ప్రస్తుత పదవీకాలం ఈ సంవత్సరం జూన్ 10 వ తేదీతో పూర్తి అవుతుంది.

మరి అయిదేళ్ళపాటు శ్రీ గిరి కేరళ గవర్నర్‌గా వుండడానికి అంగీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని, దానిని కేంద్రం ఆమోదించిందని ఆయన తెలియజేశారు.

శ్రీ గిరి 1960 జులై 1వ తేదీన శ్రీ బి. రామకృష్ణరావు స్థానే కేరళ గవర్నర్ పదవిని స్వీకరించారు.

శ్రీ రఘురామయ్యగారికి స్టేట్ మంత్రి పదవి

11 మంది డిప్యూటీ మంత్రులలో బి. ఎస్. మూర్తి, మొహియుద్దీన్‌గార్లకు తిరిగి స్థానం

లక్ష్మీమీనన్, హథీగార్లకు స్టేట్ మంత్రి హోదా

న్యూఢిల్లీ. ఏప్రిల్ 14—

కేంద్రంలో కొత్తగా నలుగురు స్టేట్ మంత్రులను, పదకొండు మంది ఉప మంత్రులను నియమిస్తూ నేటి సాయంత్రం రాష్ట్రపతి భవనం నుంచి ఒక పత్రికా ప్రకటన వెలువడింది.

లోగడ రక్షణ శాఖలో ఉప మంత్రిగా పని చేసిన శ్రీ కొత్త రఘురామయ్యకు అదే శాఖలో స్టేట్‌మంత్రి హోదా ఇచ్చారు.

శ్రీ బి. ఎస్. మూర్తిగారిని, శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ గారిని ఇదివరలో వారు పనిచేసిన శాఖలలోనే తిరిగి డిప్యూటీ మంత్రులుగా నియమించారు.

మద్రాసుకు చెందిన శ్రీమతి సౌందరం రామచంద్రన్‌ను కొత్తగా విద్యాశాఖలో ఉప మంత్రిణిగా నియమించారు.

పాతమంత్రి వర్గంలో హోంశాఖలో స్టేట్ మంత్రిగా పనిచేసిన శ్రీ బి. ఎన్. దాతార్‌ను తిరిగి అదే శాఖలో స్టేట్ మంత్రిగా నియమించారు. లోగడ విదేశాంగ వ్యవహారాల శాఖలో ఉపమంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్‌ను ఈ సారి అదే శాఖలో స్టేట్‌మంత్రిగా నియమించారు. పాతమంత్రి వర్గంలో ఇరిగేషన్ శాఖలో ఉపమంత్రి శ్రీ జైశుక్లాల్ హథీని కార్మికశాఖ సహాయమంత్రిగా నియమించారు.

పార్లమెంట్‌కు తిరిగి ఎన్నికైన ఈ క్రింది ఉపమంత్రులను తిరిగి మంత్రులుగా నియమించలేదు. సర్దార్ సూర్జిత్‌సింగ్ మజీథియా. శ్రీ అబిద్ అలీ, శ్రీమతి వైలెట్ అల్వా.

నేడు నియమించబడిన 15 మంది మంత్రులు సోమవారం ఉదయం 9-15 గంటలకు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తారు.

వీరితోపాటు వాణిజ్య పరిశ్రమలశాఖలో స్టేట్‌మంత్రిగా నియమించబడిన శ్రీ మనూభాయ్‌షాకూడా పదవీ స్వీకారం చేస్తారు.

కొత్తగా నియమించబడిన ఉపమంత్రులు

నేడు నియమించబడిన 11 మంది ఉపమంత్రుల జాబితా :

శ్రీ బి. ఆర్. భగత్ : ఆర్థికశాఖ, డాక్టర్ మన్మోహన్‌దాస్ : శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతికవ్యవహారాలు, శ్రీషానవాజ్‌ఖాన్: రైల్వే శాఖ, శ్రీ ఎ. ఎం. థామస్: ఆహార శాఖ, శ్రీ ఎస్. వి. రామస్వామి: రైల్వే శాఖ, శ్రీ ఆర్, ఎం. హజర్నావిస్: న్యాయ శాఖ, శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్: రవాణా, కమ్యూనికేషన్‌లు, శ్రీమతి తారకేశ్వరినిన్హా: ఆర్థికశాఖ, శ్రీ పి. ఎస్. నాస్కార్: వర్క్స్, గృహ నిర్మాణం, సప్లయి, శ్రీ బి. ఎస్. మూర్తి: సమాజ వికాసం, పంచాయతీ రాజ్, సహకారం, శ్రీమతి సౌందరం రామచంద్రన్: విద్యాశాఖ.

అలహాబాద్‌లో పోలీసు కాల్పులు

జైలులో మరణించిన వ్యక్తి దేహంపై పేచీ సందర్భంలో

అలహాబాద్ ఏప్రిల్ 15—అలహాబాద్ నగర కొత్వాలీవద్ద గతరాత్రి గుమికూడిన జనసమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు. జనం పోలీసులపై రాళ్ళు విసరడంవల్ల ఈ కాల్పులు జరుపవలసి వచ్చినదని తెలియవచ్చింది. అయితే ఎంతమంది గాయపడినదీ వివరాలు తెలియరాలేదు.

జైలులో ఒక ఖైదీని పోలీసులు కొట్టి చంపివేశారని. అతని దేహాన్ని తమకు అప్పగించాలని కోరుతూ సుమారు వేయిమంది ప్రజలు గతరాత్రి నగర జైలుముందు గుమికూడారు. పోలీసులు వారిని వెళ్ళిపొమ్మని కోరగా, ప్రదర్శకులు పోలీసులపై రాళ్ళను విసరడం ప్రారంభించారు. బయటపున్న రెండు పోలీసు వ్యానులకు టెలిఫోన్ జంక్షన్ బాక్స్‌కు ప్రదర్శకులు నిప్పుపెట్టారు.

ప్రభుత్వ రంగంలోనే రోడ్డు రవాణా విస్తరణ

కేంద్రసంఘం అధ్యక్షుని సూచన

రైల్వే రేట్ల పునర్వ్యవస్థీకరణ కూడ అవసరమని వెల్లడి

న్యూఢిల్లీ. ఏప్రిల్ 15—

మనదేశంలో రోడ్డు రవాణాను. ప్రభుత్వ రంగంలోనే విస్తరింపజేయాలని, రైల్వేలలో రేట్ల పద్ధతిని పునర్వ్యవస్థీకరించడం అవసరమని, కేంద్ర రవాణా, సహకార సంఘం అధ్యక్షులు శ్రీ కె సి. నియోగి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు విడుదలచేసిన ఒక పత్రంలో తెలియజేశారు.

కేంద్ర ప్రభుత్వం ఈ కమిటీని మూడు సంవత్సరాల క్రిందట ఏర్పాటు చేసింది

నివేదికను ప్రకటించడంలో ఇప్పటికే చాల జాగుజరిగిందని, తృతీయ ప్రణాళికాంతానికైనా ఈ నివేదిక తుది రూపం తయారు కాగలదో లేదో కూడ తాను ఖచ్చితంగా చెప్పజాలనని శ్రీ నియోగి తెలియజేశారు.

దేశంలో ప్రస్తుతమున్న రవాణా పరిస్థితులపై కమిటీ తయారు చేసిన ఒక పత్రాన్ని పత్రికా విలేకరులకు సర్క్యులేట్ చేశారు.

ఈ కమిటీ తన ప్రాథమిక నివేదికను గత ఏడాది ఏప్రిలవరిలో ప్రభుత్వానికి సమర్పించింది.

మన దేశంలో రవాణాకు సంబంధించిన అనేక ప్రధాన సమస్యలపై ఆయా శాఖలకు సంబంధించినవారి సూచనలను, సలహాలను తీసుకొనడం అవసరమని ఆ నివేదికలో తెలియజేశారు.

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలలో సంప్రదింపులు జరిపిన మీదటనే రోడ్డు రవాణా విధానాన్ని రూపొందించడం జరుగుతుందని ఆ నివేదికలో తెలియజేశారు.

మన దేశంలో ప్రస్తుతం ఒక్కొక్క రైల్వే లైనుపై ఖచ్చితంగా ఎంత వ్యయమవుతున్నదో ఆ వివరాలకు సంబంధించిన సమాచారం ఇంకా అందలేదని, తెలియజేశారు.

రైల్వేలలోని ఒక్కొక్క లైనులోను ఆ వ్యయాలను ఖచ్చితంగా తెలుసుకొనడానికి: ఒక రిటైర్డ్ రైల్వేశాఖ ఆర్థిక సలహాదారుని సహాయంతో కమిటీ పరిశీలన కార్యక్రమం ఇంతకుముందే ప్రారంభించిందని ఆ పత్రంలో తెలియజేయబడింది కమిటీ ఈ విషయంలో విదేశ రైల్వేశాఖల కార్యక్రమాన్ని కూడ పరిశీలించుతున్నదని ఆ నివేదికద్వారా తెలియవచ్చింది.

రోడ్డు రవాణా పరిశ్రమకు సంబంధించి నంతవరకు, సరుకుల రవాణాను ప్రభుత్వ రంగంలోనే విస్తరింపజేయాలని తృతీయ ప్రణాళికలో అంగీకరించబడిందని, అదే విధంగా ప్రయాణీకుల బస్సు రవాణాను క్రమంగా అన్ని రాష్ట్రాలలోను ప్రవేశపెట్టి విస్తరింపజేయాలని ఆ పత్రంలో తెలియజేశారు.

భారతీయ రైల్వేలలో ట్రాఫిక్ పద్ధతి మార్పుచెందడం, మరొకప్రక్క, ప్రణాళికకు అర్థిక వనరులను సమకూర్చడం. ఈ రెంటిని దృష్టిలో నుంచుకొన్న పక్షంలో, రైల్వే రవాణాలో రేట్ల పద్ధతిని పునర్వ్యవస్థీకరించడం అత్యంత ప్రధానమైన సమస్య కాగలదని ఆ పత్రంలో పెల్లడించారు.

నౌకా వాణిజ్యం

తీర ప్రాంతాలలో, నౌకా వాణిజ్యానికి సంబంధించిన ఒక ప్రశ్నల పత్రాన్ని గత ఏడాది జరిగిన భారతీయ నౌకా వాణిజ్య మహాసభకు పంపించామని, కొన్ని ప్రధాన సమస్యలపై వారి దృక్పథాన్ని తెలుసుకొనే నిమిత్తం ఆ పత్రాన్ని పంపించామని, త్వరలో వారివద్దనుంచి తగిన సమాచారం అందగలదని భావిస్తున్నామని కమిటీ తన పత్రంలో తెలియజేసింది.

విమాన రవాణాకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితినిగురించి కమిటీ పూర్తి సమాచారాన్ని సేకరించు తున్నదని. అభివృద్ధి చెందిన దేశాలలోని పౌర విమాన శాఖలను దృష్టిలో నుంచుకొని. మన దేశంలోని పౌర విమానశాఖను ఏ విధంగా అభివృద్ధి చేయదగునో పరిశీలన జరుపుతున్నదని కమిటీ నివేదికలో పెల్లడించారు.

మన దేశంలో రవాణావిధానంపై ఖచ్చితమైన నిర్ణయాలు చేయడానికి, సరియైన విధానాన్ని రూపొందించడానికి, కొన్ని ప్రధానమైన సమస్యలపై తగిన సమాచారం లభించక పోవడమేగాక ఈ విషయమై సమగ్రమైన పరిశీలన జరపడానికి తగిన సిబ్బంది లేకపోవడం కూడ ఒక కారణమని శ్రీ నియోగి తెలియజేశారు.

సరిహద్దు సమస్యపై చైనా లేఖ

నేషనల్ అసెంబ్లీ ఆమోదం

పెకింగ్. ఏప్రిల్ 15—భారత - చైనా సరిహద్దు నిర్ణయం విషయమై ఫిబ్రవరి 26వ తేదీన ఇండియాకు పంపిన ఒక లేఖను నిన్న వారంనాడు జరిగిన రహస్య సమావేశంలో పీపుల్స్ చైనా నేషనల్ అసెంబ్లీ ఆమోదించినట్టు ఇక్కడ అధికవర్గాలు తెలియజేశాయి.

ఈ లేఖనుశుక్రవారమే ఇక్కడ విడుదల చేశారు.

సరిహద్దులో యథాతథ పరిస్థితికి భంగం కలిగించడానికి ఇండియా తనకు తానై ఎట్టి ప్రయత్నం చేసినా విషమ పరిణామాలకు దారి తీసే తీవ్రప్రమాదం ఏర్పడుతుందని ఆ లేఖలో చైనా బెదరించింది

రవీంద్రుని శతజయంత్యుత్సవాల సమాప్తి

శాంతినికేతన్, ఏప్రిల్ 15 — ఒక సంవత్సరంగా జరిగిన విశ్వకవి రవీంద్రుని శతజయంత్యుత్సవాలు నిన్నటితో పరిసమాప్తమైనవని తెలియవచ్చింది.

ఈ జయంత్యుత్సవాలు నిన్న శాంతినికేతన్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో ముగిసినవి.

అభ్యుదయపథంలో ఆంధ్ర నగరాలు

వరంగల్లు ప్రత్యేక సంచిక

ప్రచురణ : ఏప్రిల్ 25

అభ్యుదయ పథంలో ఆంధ్ర నగరాలు అనే శీర్షికక్రింద మేము ప్రచురిస్తున్న ప్రత్యేక సంచికల పరంపరలో ఈమారు వరంగల్లు సంచికను ఏప్రిల్ 25 వ తేదీ ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

చరిత్ర ప్రసిద్ధి నందిన వరంగలు పట్టణం గూర్చిన వ్యాసాలు పంపవలసిందిగా వ్యాసకర్తలను, అభ్యర్థిస్తున్నాము.

ఎడిటర్,
"ఆంధ్రజ్యోతి"

ప్రజలలో సమైక్య సాధనకు కృషి

అత్యవసరమని ఢిల్లీలో రేడియో సాహిత్య గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ గోపాలరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—

దేశంలో జాతీయ, భావ సమైక్యాలను సాధించడానికి, పిభిన్న సంస్కృతులు, భాషావర్గాల వారిలో "మనమందరమూ ఒకటే" అన్న భావాన్ని పెంపొందింప చేయడం అత్యవసరమని, రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఆకాశవాణి ఆడిటోరియంలో నేడిక్కడ ఏర్పాటయిన సప్తమ రేడియో సాహిత్య సమ్మేళనానికి శ్రీ గోపాలరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

13 భారతీయ భాషలకు చెందిన 124 మంది రచయితలు పాల్గొన్న ఈ సమ్మేళనంలో "అంతర్భాషావగాహన" గురించి ప్రధానంగా చర్చిస్తారు.

నేటి నుంచి రెండు రోజులపాటు జరిగే ఈ సభలో ఇంతవరకు భారతీయ భాషలలోని అనువాదాలలో జరిగిన కృషిని సమీక్షిస్తారు.

జాతీయ భావసమైక్యాన్ని పెంపొందించడంలో సాహిత్యవేత్తలపట్ల గురుతర బాధ్యతగలదని గోష్ఠికి హాజరైన రచయితలను ఉద్బోధిస్తూ శ్రీ రెడ్డి ఎక్కాణించారు.

సమాచారశాఖ మంత్రిగా శ్రీ రెడ్డి పాల్గొన్న ప్రథమ సమావేశమిదే.

"ఎవరి మార్గాన్ని" వారు అనుసరించకుండా, అంతా కలిసి జాతీయ సమైక్యాభివృద్ధికి భారత, కళా, సంస్కృతుల ప్రాభవానికి పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సమైక్యం, వివిధ భాషలవారి మధ్య సామరస్యాల ఆవసరంగురించి అంతగా పక్కాణించ వలసిన అవసరం లేదని, ఇటువంటి విషయాలలో ప్రాంతీయ దురభిమానం సంకుచిత తత్వాలకు చోటుండరాదని ఆయన అన్నారు.

తమ, తమ రచనలలో మానవత్వ ప్రబోధాన్ని వెల్లడించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

మన సంస్కృతి, వారసత్వాలే అన్ని భాషలకు ప్రాతిపదికలని ఆయన వివరించారు.

హిందీ భారతీయ భాషలలో ప్రఖ్యాతిగన్న భాషయని, దానిని జాతీయ భాషగా గుర్తించాలనడం సముచితమేనని, అయితే హిందీ రచయితలు ఇతర భాషలతో కూడ పరిచయాన్ని సంపాదించడం మరువకూడదని, హిందీని ఇతర భాషలలోనికి, ఇతర భాషలను హిందీలోనికి అనువదించాలని ఆయన సూచించారు.

ఇతరభాషలను నిరాదరంతోను, అసూయతోను చూడరాదని కూడా ఆయన చెప్పారు.

రాజకీయ హద్దులు అటువంటి సంకుచిత తత్వాలకు దారితీయరాదని, వివిధ భారతీయ భాషలలో విజ్ఞాన సమపార్జన చేసి మన సంస్కృతి ప్రతిరూపమని ఆయన అన్నారు.

కళాశాలలలోను, పాఠశాలలలోను ప్రాంతీయ భాషలలో విద్యాబోధనను ప్రవేశపెట్టడంలో సముచిత కృషిచేయాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్‌కు శ్రీ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఆయన ఢిల్లీ, అలీఘర్ విశ్వవిద్యాలయాల కృషిని కొనియాడారు.

ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ శ్రీ డి పి. భట్ మంత్రికి, ప్రతినిధులకు స్వాగతమిచ్చారు

సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ బి. వి. (మామా వారేర్కర్ మాట్లాడుతూ భావ సమైక్యసాధనలో లిఖిత పూర్వకమైన వదం కంటె నోటితో చెప్పే మాటకే అధిక ప్రాధాన్యత వుంటుందని పేర్కొన్నారు.

కనుకనే జాతీయ సమైక్య సాధనలో చేరాలి.

ఆకాశవాణి ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నదని ఆయన పక్కాణించారు.

విజయవాడ ఉపఎన్నిక

కాంగ్రెస్, కమ్యూనిస్టు అభ్యర్థులమధ్య తీవ్రమైనపోటీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ ఏప్రిల్ 15—విజయవాడ దక్షిణ నియోజకవర్గానికి నేడు జరిగిన ఉపఎన్నికలో నూటికి 60 మంది 70 వరకు వోట్లు పోలు అయినట్టు తెలుస్తున్నది.

గత జనరల్ ఎన్నికలలో ఈ నియోజకవర్గానికి ఎన్నికైన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మృతి చెందినందున ఈ ఉపఎన్నిక జరిగింది.

నేడు జరిగిన పోలింగు సరళిని బట్టి ఎక్కువ పోలింగ్ స్టేషన్‌లలో కాంగ్రెసు అభ్యర్థి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావుకు మెజారిటీ వోట్లు పడినట్టు తెలుస్తున్నది.

నేటి ఉదయం 11 గంటలవరకు వాతావరణం చల్లగా, ఆహ్లాదకరంగా వున్నది. కాని, మధ్యాహ్నం నుంచి ఎండ మిక్కుటంగా వున్నది.

నేటి తెల్లవారేసరికి పెక్కు పోలింగ్ స్టేషన్‌లలో వోటర్లు బారులు తీరి నిలబడినారు.

ఉదయం కొన్నిచోట్ల పోలింగ్ మందకొడిగా జరిగినప్పటికీ, మధ్యాహ్నం ఎండ తీవ్రంగా పున్నప్పటికీ, పున్నమ్మ తోట అరుంధేలు సత్రం మొదలైనచోట్ల పున్న పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ చురుకుగా జరిగింది.

గత జనరల్ ఎన్నికలలోవలె కాక, ఈ సారి పోలింగ్ సందర్భంలో ఉభయ వర్గాలమధ్య కొన్నిచోట్ల వాగ్వాదాలు, చిన్న తగాయిదాలు జరిగినవి.

దుండగీడులు విసరినరాళ్ళవల్ల శ్రీ జి. ఎస్. రాజుగారి ద్రయివర్‌కు గాయాలు తగిలినవి. అతడికి వెంటనే చికిత్సచేశారు.

నేటి సాయంకాలం నాలుగు గంటలకు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితికి భంగం కలుగలేదని, అక్కడక్కడ స్వల్ప మైన వాగ్వాదాలు, ఘర్షణలు తప్ప పెద్ద సంఘటనలేమీ జరుగలేదని అన్నారు.

అయితే, కొన్నిచోట్ల కొందరిని పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారని వార్తలు వచ్చినవి కాని, అవి ఇంకా ధ్రువపడలేదు.

ఉదయం గాంధీజీ మునిసిపల్ హైస్కూల్‌లోని పోలింగ్ స్టేషన్‌లో పురుషులకంటె స్త్రీలే ఎక్కువగా క్యూలలో నిలబడి వోటు కాంగ్రెస్‌కే ఎక్కువ వోట్లు పడినట్టు తెలుస్తున్నది

సూర్యారావుపేటలో ఉదయం పోలింగు చురుకుగా జరిగింది.

మహంతిపురం పోలింగ్ స్టేషన్‌లో ముస్లిం స్త్రీలు పర్దాలు ధరించి బారులు తీరి క్యూలో నిలబడ్డారు.

ఇక్కడ లోగడ కమ్యూనిస్టు పార్టీకి ఎక్కువ వోట్లు పడినవి, ఈసారి కాంగ్రెస్ కమ్యూనిస్టుపార్టీలకు చెరి సగం పడినట్టు తెలుస్తున్నది.

చిన్న మార్కెట్టు ప్రాంతంలో కాంగ్రెసుకే హెచ్చు వోట్లు పడినవట.

7 వ వార్డులో కాంగ్రెసుకు మెజారిటీ రావచ్చునని భావిస్తున్నారు, ఇంచిపేటలో ఇదివరకు కమ్యూనిస్టుపార్టీకి మెజారిటీ

(మిగతా 4 వ పేజీలో)

1962 ఏప్రిల్ 16 సోమవారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
చైత్ర శుద్ధ ద్వాదశి
ద్వాదశి : రా॥ 11-43
పుబ్బ : రా॥ 11-8
శేషవర్జ్యం : ఉ॥ 6-51 వరకు

★ ★ ★

1962 ఏప్రిల్ 17 మంగళవారం
శ్రీ శుభకృతునామసంవత్సర
చైత్ర శుద్ధ త్రయోదశి
త్రయోదశి : రా॥ 2 8
ఉత్తర : రా॥ 2-5
వర్జ్యం ఉ॥ 7-14 నుంచి 9-02 వరకు

పశు వైద్యం

[1 వ పేజీ తరువాయి]

చేయండి. అవసరమైన "ఆంధ్రజ్యోతి" ఆఫీసునకు జవాబు రాయండి.

జి. సూర్యనారాయణరాజు,
చిప్పలపాలెం.

ప్రశ్న: (1) మాకు ఒకగేదె వున్నది మంచి జాతిలోనిదే అని చెప్పవచ్చు. అది తొలుచూలు యీత యీనినపిదప ఒక చన్నుకట్టునుంచి అసలు పాలు రాలేదు. మరల మొన్న దీపావళికి రెండవయీత యీనినది. అప్పుడు మిగిలిన మూడు చనుకట్లవలె ఈ చనుకట్టుకు గూడ చేవ వచ్చినది. పాలు వస్తాయిని తలంచాము. కాని దాగుపడక, కడకు ఆ చనుకట్టు ఎండిపోయినది. కాని అప్పుడే నెల్లాళ్ళనుంచి ఒంటిపూటగాని పాలు యిచ్చుటలేదు. ఎంత మేపినానూ తేలుటలేదు. దీనికై మేము తీసుకోవలసిన జాగ్రత్త లేమిటో "ఆంధ్రజ్యోతి" ద్వారా తెలియపరుస్తారని ఆశిస్తున్నాను.

ప్రశ్న 2 : ఈ గేదె దూడకు (రెండవ యీతది) మిణ్ణల్లులు పట్టుటవల్ల నైతేనేమి, కాకులు పొడుచుటవల్లనేమి చాలవరకు వెంట్రుకలు ఊడిపోయినవి, వెంట్రుకలు ఊడినచోట కొంత తెల్లగాను, కొంత నల్లగాను ఉంది. శరీరమంతటా పొట్టులేచి నట్లుంది, చాల నీరసంగా వుంది తేలవలేకుండా వుంది. మిత్రులు కొందరు కుమ్మరి బూడిద వ్రాయమంటే వ్రాశాము. కాని ఏమియు గుణమివ్వలేదు. మీ విలువైన అభిప్రాయమును "ఆంధ్రజ్యోతి" ద్వారా తెలియజేస్తారని ఎదురు చూస్తున్నాను.

సమా : 1. ఉదయాన లావుపాటి ఆవాలు గిద్దెడు, అల్లపు కొమ్ములు నాలుగు, తాటి బెల్లము గుప్పెడు, శనగపిండి గుప్పెడు, పుప్పు అరశోల కలిపి తినిపించండి.

సాయంకాలమున తెలికపిండి పావు వీశై, మెంతులు గిద్దెడు, మజ్జిగ రెండుశేర్లు కలిపి నానవేసి రుబ్బి పెట్టండి. ఇట్లా రోజు రెండుపూటల వ్యాధి నివారణ అగువరకు వాడండి. అవసరమైతే "ఆంధ్రజ్యోతి" కార్యాలయమునకు జవాబు రాయండి.

సమా : 2. పసిదూడలను కట్టు ప్రదేశములు చెడువాసన మొదలైనవి లేకుండా పరిశుభ్రంగా వుంచాలి. ఆరోగ్యమే మహాభాగ్యమను సామెతను గుర్తించుకోవాలి. దూడలను కాకులు మొదలగునవి పొడవకుండా జాగ్రత్తగా కాపాడాలి. వర్షాకాలములందు వాటిని తడవనీయక చలికాలమందు విస్తారంగా చలి గాలి తగులనీయక, ఎండ కాలములందు వడగాడ్పుల వలన ప్రయాస గలుగకుండా వాటిని కాపాడాలి. పసిదూడలకు పాలెక్కువగాకుండా, ప్రతి రోజు ఒక ప్రక్కపాలను మేత పెట్టేవరకు వదలి పెట్టాలి. ఇట్లు దూడలను జాగ్రత్తగా పోషిస్తే ప్రతిఫలము అధికముగా మన కర్షకులు పొందగలుగుతారు.

నీటిలో వస పొడి వేసి కాచి ఆ నీటితో శరీరమునంతా కడిగి తుడవాలి. తరువాత శరీరమున కంతటికి నువ్వుల నూనె, వస పొడి, గాడిద గడపాకు పసరు కలిపి రాయాలి. లేక నీలిమందు, వెన్న పూస, కొబ్బరి నూనె కలిపి రాయవచ్చు. ఈ రెండు చికిత్సలలో ఏదో ఒక దానిని అనుసరించవచ్చు.

డి. రామానుజయ్య,
విజయనగరం.

ప్ర : మా ఎద్దులు ఎంత మేపినా బలియుట లేదు. కావున దీనికి నివారణోపాయం తెలియజేయగోరుతున్నాను.

స : ఉదయాన అల్లపు కొమ్ములు నాల్గు, నీరుల్లిపాయలు నాలుగు, తాటిబెల్లము తగినంత, పసుపు గుప్పెడు, పుప్పు అరశోల కలిపి, దంచి వుదయాన ఒక్కొక్క ఎద్దు నరు పెట్టండి.

సాయంకాలమున తెలికపిండి అరవీశై, పాలు శేరు కలిపి నానవేసి పెట్టండి. ఇట్లా రోజు రెండు పూటల చొప్పున 20 రోజులు చేయండి. వ్యాధి నుంచి విముక్తి చెందగలవు.

మాలే శివకుమార్,
ఏలూరు.

ప్రశ్న : గేదెను కొని రెండు నెలలయింది. గేదె చాలా బలముగా నున్నది. ఒక్కొక్క రోజు ఏడు అర్ధపావులు, లేక శేరు పాలు ఇస్తున్నది. కాని ముందుగానే రొమ్ములలోనే చేపు ఉంటున్నది. ఆ చేపు నాలుగైదు రోజులు ఉంటుంది. దోసకాయలు, కొబ్బరికాయ వేస్తే రెండు రోజులకు తగ్గుతున్నది. రొమ్ములలో చేపు ఉండినప్పుడే పాలు చాల తక్కువగా ఉంటాయి. మేడు రోజు సవాశేరు నువ్వుల తెలగపిండి, వేరుశనగ పిండి అర్ధ శేరు, నూకల జావ, జనపతిట్టలు రెండు ప్రతినిత్యము వేస్తున్నాము. కాని ఇన్ని వేసినా పైన చెప్పిన ప్రకారము పాలు ఉంటున్నవి. నాలుగు శేర్లు అయినవి అంటే ఉప్పు చింతపండు, వడ్లు అద్ది సూదీ దారములో కుట్టినారు. ఇది జరిగి నెల రోజులయింది. నిన్నటి నుండి రొమ్ములు చేపే ఉంటున్నవి. నిన్న రాత్రి శేరు పాలు ఇచ్చినది. ఈ రోజు ఉదయము అయిదు అర్ధపావులు పాలు ఇచ్చినది. ఇలా అపుడపుడు చేపు వస్తూ ఉంటున్నది. మరల తగ్గిపోతున్నది. గేదెను కొన్నదగ్గిరనుంచి చాల అవస్థ పడుతున్నాము దయ యుంచి దీనికేమైనా చికిత్సా విధానమును తెలుపగోరెదను.

సమాధానం: తెల్ల ఆవాలు ఒకటిన్నర తులాలు, చేదు జీలకర్ర ఒకటిన్నరతులాలు, పచ్చికొబ్బరికాయలోని కొబ్బరి, జొన్నపిండి అరశేరు కలిపి నూరి ముద్దచేసి పెట్టవలెను.

సాయంకాలమున తెలికపిండి అరవీశై, శనగలు వచ్చివి శోలెడు, మెంతులుగుప్పెడు, వుప్పు శోలెడు కలిపి మజ్జిగలో నానవేసి సాయంకాలమున రుబ్బి పెట్టండి. ఇట్లా రోజు రెండుపూటలా 10 రోజులు చేసి చూడండి.

జైలునుంచి ఖైదీల పరారీ

ఇండోర్‌లో సంఘటన

ఇండోర్, ఏప్రిల్ 15— ఇండోర్ సెంట్రల్ జైలులో దీర్ఘకాలపు శిక్షలు అనుభవిస్తున్న ముగ్గురు ఖైదీలు తాడువుండే జైలుగదుల ఇనుప కిటకిటాలను కోసివేసి నిన్న తెల్లవారు జామున జైలుగోడ దూకి పారిపోయారు.

అయితే ఈ ముగ్గురులో ఒకడు పన్నాలుగు అడుగుల ఎత్తుగల జైలుగోడను దూకుతూ కిందపడి తన కాలు పోగొట్టుకొన్నాడు. అతనిని తిరిగి పోలీసులు పట్టుకున్నారు.

మిగిలిన ఇద్దరు ఇక్కడికి ఎనిమిది మైళ్ళ దూరంలో వున్న సాన్‌వేర్ వైపు పారిపోయారు. దారిలో వీరు పాలుఅమ్మే యిద్దరు వ్యక్తులను అటకాయించి తమ జైలు దుస్తులు కనపడకుండా వుండే నిమిత్తం వారి వద్ద నున్న దుస్తులు లాగుకొని, అవి ధరించి పారిపోయినట్టు తెలుస్తున్నది.

వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఈ ముగ్గురిలో తిరిగి పట్టుబడిన వ్యక్తి ఒక హత్య సందర్భంలో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నాడిని మిగతా వారు ఒక్కొక్కరు కనీసం మూడు సార్లు అయినా శిక్షలకు లోనై, దొంగతనం సందర్భంలో ఇప్పుడు ఆరు, ఏడు సంవత్సరాల శిక్షను అనుభవిస్తున్నారని జైలు అధికారులవల్ల తెలుస్తున్నది.

హరిద్వార్‌వద్ద కుంభమేలా

గంగానదిలో 20 లక్షలమంది స్నానం

హరిద్వార్, ఏప్రిల్ 13 —(కుంభమేలా సందర్భంలో నే డిక్కడ గంగానదిలో 20 లక్షలమంది యాత్రికులు స్నానం చేశారు.

సూర్యోదయం కాక పూర్వం కొన్ని గంటలనుంచి పాద యాత్రికులు 20 మైళ్ళ పొడవునా దారులు తీర్చి వున్నారు.

హృషీకేశ్ వైపునుంచి అయిదు లక్షల మంది యాత్రికులు వచ్చారని అంచనా వేశారు.

సూర్యోదయం ముందుగానే స్నానాలు ప్రారంభమైనప్పటికి మధ్యాహ్నం 12 గంటలకు ఉధృతంగా సాగింది.

గంగానదిలో ముగ్గురి మృతి

కుంభమేలా సందర్భంలో నే డిక్కడ ముగ్గురు మరణించారు. ఒక యువకుడు నదిలో ఈదుతూ అదృశ్యుడైనాడు. అతనిని రక్షించడానికి అతని అన్న నదిలోకి దుమికి తన ప్రాణంకూడా కోల్పోయాడు. అంతకు ముందు ఒక పోలీసు కానిస్టేబిలు కూడా మరణించాడు.

కుంభమేలా సమాప్తి

హరిద్వార్ ఏప్రిల్ 15—గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న కుంభమేలా, నిన్నటితో ముగిసింది.

పురోహితులు గంగానదికి "హారతి" ఇస్తున్న సందర్భంలో లక్షలాది యాత్రికులు భక్తులు తిలకించారు.

ఈ ఉత్సవాన్ని దర్శించడానికి వచ్చిన ఒక విదేశీ యాత్రికుడు మేలాను గురించి వ్యాఖ్యానిస్తూ "ఒకే పుణ్యక్షేత్రంలో ఇన్ని లక్షల మంది యాత్రికులురావడం నేనెక్కడ చూడలేదు" అన్నారు.

పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ప్రాంతాలకు వెళ్ళే సుమారు నలభై స్పెషల్‌రైళ్ళను వేశారు.

కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సమావేశం

ఈనెల 21,22 తేదీలలో ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 — కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గం ఈ నెల 21,22 తేదీలలో ఇక్కడ సమావేశ మవుతుందని, జాతీయ సమితి 23 వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు జరుగుతుందని పార్టీ కార్యాలయం నిన్న ఇక్కడ ప్రకటించింది.

బ్రెజిలియన్ మిత్రులతో రోదసీ యాత్ర విశేషాలను గురించి ముచ్చటిస్తున్న మేజర్ యూరీ గగారిన్

ప్రపంచ రాజకీయాలు

యుద్ధ విరమణ అనంతరం ఫ్రాన్సు పరిస్థితి

"మార్చి 19 వ తేదీన అల్జీరియాలో యుద్ధవిరమణ జరిగిందిగాని శాంతి స్థాపన జరగలేదు."

అని "ఎకానమిస్టు" పత్రిక పారిస్ విలేకరి వ్రాశాడు. ఇది నిజమే. అంతేకాదు యుద్ధవిరమణ అధికారపూర్వకంగా అమలులోకి వచ్చి ఇన్నివారాలయినా, ఇంతవరకూ కూడా శాంతిస్థాపన జరగలేదని చెప్పవచ్చు. అల్జీరియాలో ప్రతిరోజూ నిష్కారణంగా, నిర్హేతుకంగా జరుగుతున్న హత్యాకాండను చూస్తే ఈ విషయం తెల్లమవుతుంది.

అయినా, ఫ్రాంకో - అల్జీరియన్ యుద్ధం మటుకు ముగిసిపోయింది. రహస్య సైన్యం ఇంకా కొన్నాళ్ళపాటు హత్యాకాండను సాగించవచ్చుగాని, యుద్ధవిరమణ అనంతర పరిస్థితిని చూస్తే, ఈ హంతకులకు ఫ్రెంచి సైన్యంలో సానుభూతిపరులు రాను రాను తగ్గిపోతున్నారని కూడా వ్యక్తమవుతుంది. ఇప్పుడు అల్జీరియాలోని ఫ్రెంచి సేనలలో ఎక్కువ మంది ఫ్రాన్సులో నిర్బంధంగా రిక్రూట్ అయివచ్చిన వారే కావడం దీనికి ముఖ్యకారణం. ఫ్రెంచి సైనికాధికారులలో వారికి సానుభూతిపరులుంటే ఉండవచ్చుగాని సైనికులలో ఎవరూ లేరు.

దీనంతటి ఫలితంగా, అల్జీర్స్, ఓరాన్, తదితర కోస్తా నగరాలలోని యూరపియన్ ప్రజలలో రహస్య సైన్యం పట్ల ఇదివరకున్న సానుభూతి కూడా తగ్గిపోతున్నది రహస్య సైన్యం ఇక చేయగలిగించేమీ లేదన్న నిరాశ యూరపియనులకు ఎక్కువ అవుతున్నది. అంతేకాదు, "లీ మాండ్" పత్రిక విలేకరి మొన్న అల్జీర్స్ నుంచి వ్రాసినట్టు "సామాన్య యూరపియన్ పౌరులు రహస్య సైన్యం నైతికంగా సమర్థనీయమా, కాదా అనే కాక, అసలు ఆ సైన్యం అవలంబించే వర్తనలు కార్యకారులవుతాయా, కాదా అని కూడా సంశయిస్తున్నారు."

రహస్య సైన్యం పలుకుబడి తగ్గుదల

రహస్య సైన్యం పలుకుబడి ఇంతగా తగ్గిపోతుందని ఫ్రాన్సులో పరిశీలకులెవరూ భావించలేదు. "సలానాటీ" దుకా విద్రోహం జరిపే అవకాశాలు ఫ్రాన్సులోనే కాదు, అల్జీరియాలో కూడా వెనుకబట్టాయి. ఇప్పుడిక ఫ్రాన్సులో ప్రజాదృష్టిని ఆకర్షిస్తున్న విషయం ఒకటే: అల్జీరియన్ యుద్ధవిరమణకు రాజకీయ పరిణామాలేమిటీ అని. రిపరెండం జరిగిపోయింది. యుద్ధవిరమణను ఫ్రెంచి ప్రజలు ఆమోదించారు. సరే, బాగానే వుంది. ఇప్పుడిక ఏం జరుగనున్నది? ఇదీ ప్రస్తుత ప్రశ్న.

చిత్రమేమిటంటే, ఫ్రాన్సులో ఏం జరుగుతుందో ఊహించడంకంటె, అల్జీరియాలో ఏం జరుగనున్నదో ఊహించడమే సులభంగావున్నది. ఎందుకంటే, అల్జీరియాలో స్థాపించబడిన తాత్కాలిక ప్రభుత్వం తన కర్తవ్యాన్ని తాను-అంటే అల్జీరియన్ స్వయం నిర్ణయానికి సంబంధించిన ఒడంబడిక షరతులను అచ్చటంగా అమలు చేయగలుగుతుందనడంలో సంశయంలేదు. జనరాలు ఈ వేసవి ఆఖరయ్యేలోగానే ప్రభుత్వం ఏర్పడి పనిచేస్తూ వుండగలదు. అల్జీరియన్ ప్రతినిధులు ఇప్పటికే వివిధ పాశ్చాత్య రాజధానులకువెళ్ళి ముమ్మరంగా తాము స్థాపించబోయే రాయబార కార్యాలయాలకు తగిన వసతి సౌకర్యాలను వెదుకుతున్నారని తెలుస్తున్నది. అల్జీరియా విప్లవ ప్రభుత్వాన్ని సోవియెట్ యూనియన్ గుర్తించడంతో ఫ్రాన్సు అనివార్యంగా, చిరాకుపడి తన మాస్కో రాయబారిని ఉపసంహరించుకోవడం జరిగినా, ఇప్పటికే అల్జీరియన్ ప్రతినిధులు వివిధ తూర్పుయూరప్ రాజ్యాలలో రాయబారులుగా వ్యవహరిస్తూనే వున్నారు. అందుచేత అల్జీరియాలో జనవాక్య నిర్ధారణ జరిగిన తరువాత సుస్థిరప్రభుత్వం ఏర్పడ్డంతో, దానికి అంతర్జాతీయ పరిగణన లభిస్తుందని కూడా నిస్సందేహంగా చెప్పవచ్చు.

ఫ్రాన్సులో ఏం జరుగుతుంది?

ఈ కారణంగా, అల్జీరియాలో "సప్త వర్ష సంగ్రామం" ముగియడంతో, ఆ దేశానికి సంబంధించినంతవరకు, తిరుగులేని పరిణామాలు జరిగినట్టే. కాని ఫ్రాన్సులో పరిస్థితి సరిగా దీనికి విరుద్ధంగా వున్నది. ఫ్రెంచి రాజకీయ వ్యవస్థ మళ్ళీ పూర్వంలాగా జూపుకారి పోవడం మొదలెట్టింది. మరి, యీసారి అది ఏరూపంలో తిరిగి గట్టిపడుతుందో ఎవరూ చెప్పలేకుండా వున్నారు. పైకి చూడానికి మాత్రం ఐదవ రిపబ్లిక్ దృఢంగా, స్థిరంగా వున్నట్టు కనబడుతుంది. అయితే, పైకి కనిపించే దృశ్యం అన్నివేళలా నమ్మదగింది కాకపోవచ్చు. ఇంతవరకు తెలిసిన సమాచారాన్నిబట్టి జనరల్ డిగోల్ ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీని ఈ వేసవి ముగిసేలోగానే ఎప్పుడో రద్దుచేయాలని ఇంకా అలోచిస్తూనే వున్నట్టు తెలుస్తున్నది. అసెంబ్లీలోని గాలిస్టువర్గం, ప్రభుత్వాన్ని సమర్థించే ఇతర పక్షాల సభ్యులు ఇందుకు తీవ్రంగా అంచోళన చెందుతున్నారు. కాని ప్రెసిడెంట్ డిగోల్‌కు సన్నిహితులైన సలహాదారులుమాత్రం అసెంబ్లీని రద్దుచేయడమే మంచిదని భావిస్తున్నారు. యుద్ధ విరమణవల్ల ఫ్రెంచి ప్రజలలో అధిక సంఖ్యాకులు ఒకే పెద్ద బరువు తమ గుండెలపైనుంచి తొలగిపోయినట్టు తృప్తిగా నిట్టూర్పు విడుస్తున్నారని, ఈ తృప్తికారణంగా, డిగోల్ కు కొత్త ఎన్నికలలో చాలా మెజారిటీ రాగలదని. డిగోల్‌వల్ల ఇప్పటి అసెంబ్లీకంటె ఎక్కువ వినయ విధేయతలతో ప్రవర్తించగల కొత్త అసెంబ్లీ ఏర్పడగలదని వారు చెబుతున్నారు.

అయితే దీనికి విరుద్ధంగా భావించే గాలిస్టు పార్టీయులు కూడా ఎక్కువమందే వున్నారు. వెంటనే ఎన్నికలు జరిపితే, డిగోల్ పక్షానికి మెజారిటీ లభిస్తుందని వీరు భావించడంలేదు. ఇప్పటి అసెంబ్లీని రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరిగితే, గాలిస్టు ప్రభుత్వానికి అపకారం జరగడం ఖాయమని వారు భయపడుతున్నారు.

ఈ భయం కేవలం ఆధారరహితమైనది కాదు. గడచిన చాలా నెలలుగా, ప్రజాభిప్రాయం డిగోల్ ప్రభుత్వానికి అనుకూలంగా లేదు. నిజానికి, ప్రతికూలంగా వున్నదనే చెప్పాలి. గడచిన ఫిబ్రవరిలో జరిగిన సంఘటనలు ఫ్రెంచి ప్రజల మనస్సులపై - పారిస్‌లోనే కాదు, ఇతరత్రా కూడా— చెరగని ముద్ర వేశాయి. అల్జీరియాలో యుద్ధాన్ని మంత్రదండంలో "హూష్" అని అంతంచేసిన ఐంద్రజాలికుడుగా డిగోల్‌ను ఎవరూ పరిగణించడంలేదు. ఎందుకంటే ఈ యుద్ధంలో, చనిపోయిన ఫ్రెంచి పౌజులను లెక్కలోకి తీసుకోకుండానే, సుమారు 17 వేలమందిదాకా సైనికులే నిహతులయ్యారు. ఇక ధనవ్యయం 350 కోట్ల పౌనుదాకా అయింది. అందుచేత ఈ యుద్ధాన్ని ఎప్పుడో అంతంచేసి పుచ్చవలసిందన్న అసంతృప్తే ప్రజలంగా వున్నది. ఇప్పుడు యుద్ధాన్ని విరమించడానికి కూడా కారణం, ఫ్రెంచి ప్రభుత్వానికి కలిగిన హృదయ పరివర్తనం కానే కాదని, సంఘటనల ఒత్తిడి, ప్రజాభిప్రాయ ప్రాబల్యం- ఇవే కారణమని అంతా భావిస్తున్నారు. కమ్యూనిస్టులు ఈ ముక్కపైకి చెప్పేస్తున్నారు. ఇతర వామపక్షాల ఈ ఏకాభిప్రాయానికి మెండిస్‌ఫ్రాన్స్ వారు, ప్రముఖనాయకులు కూడా ఈభావాన్ని బాహాటంగా ప్రకటిస్తున్నారు.

వామపక్షాల పలుకుబడి

ఇది కేవలం ఎవరో కొందరి అభిప్రాయం మాత్రమే కాదు; నిజం కూడా అంటే, ఈమధ్య స్థానిక పరిపాలనరంగంలో ఫ్రాన్సులో చాలాసార్లు ఎన్నికలు జరిగాయి. సెనేట్ ఎలక్టోరల్ కాలేజ్‌కు జనరల్ కౌన్సిలర్లను ఎన్నుకొనడానికి కూడా ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలన్నిటిలోను ఫలితాలు వామపక్షాలకు, అందులోనూ తీవ్రవాద వామపక్షాలకు అనుకూలంగా వున్నాయి. ఈసారి ఎన్నికలు జరిగితే, కమ్యూనిస్టులు ప్రస్తుతపు ఎలక్టోరల్ పద్ధతి ప్రకారం ఎక్కువసంఖ్యలో ఎన్నిక కాకపోవచ్చుగాని, ఇదివరకు కంటె అధికంగా ఓట్లను సంపాదించగలమని నమ్ముతున్నారు. ఏ యితర పార్టీకి రానన్ని ఓట్లు తమ ఒక్క పార్టీకే వస్తాయని వారు విశ్వసిస్తున్నారు ఇతర వామపక్షాలలోను, అతివాద పక్షాలలోను కలిసియునైటెడ్ ఫ్రంటును కూడా ఏర్పరచగలమని వారు చెబుతున్నారు. ఈ కృషిలో వారు కృతకృత్యులైతే, మొత్తం నేషనల్ అసెంబ్లీరాజకీయ స్వరూపమే మారిపోతుంది.

ఇది కొంతవరకు దూరాలోచనేగాని, పూర్తిగా కాదు. ఎందుకంటే, చాలాకాలంగా ఇతర రాజకీయ పక్షాలనుంచి వెలివేయబడిన కమ్యూనిస్టులు ఈ మధ్య ఆ వెలినుంచి కొంతవరకు తప్పించుకో గలిగారు. అయితే ఇది ఒక్క అల్జీరియా సమస్యకు సంబంధించినంతవరకు, ప్రజా శత్రువులను అణచి వేయడానికి ప్రభుత్వం ప్రయోగించిన దమననీతికి సంబంధించి సంతవరకు మాత్రమే సాధ్యమైంది. ఈ సమస్యలో వారు కొంతవరకు ఇతర రాజకీయ పక్షాలు కొన్నిటితో ఐక్యమత్యం సాధించగలిగారు. ఇప్పుడీ ఐక్యమత్యాన్ని ఎన్నికల రంగంలోకి కూడా విస్తరించగలరా అనేది వేరేవిషయం. ఎన్నికలు అనే పరికి, అనేక యితర సమస్యలు, పార్టీ అభిమానాలు తలఎత్తుతాయి. అదీగాక డిగోల్ చేతిలో తురుపు ముక్కలాంటి సోషలిస్టు నాయకులు గైమోలేవున్నారు. ప్రభుత్వ దమననీతిని నిరసించడంలో తన అనుయాయులు కమ్యూనిస్టులలోను, ఇతర వామపక్షాలవారిలోను చేరకుండా గైమోలే చేయలేకపోయిన మాట నిజమే. కాని, ఎన్నికల విషయం వచ్చే సరికి సోషలిస్టులు తమ నాయకుని మాటే వింటారు. ఫ్రాన్సులో సోషలిస్టులు కమ్యూనిస్టులలో ఎన్నికల పొత్తు కుదుర్చుకోనడం గైమోలే బ్రతికి వుండగా జరగదు.

ఈ భయం కేవలం ఆధారరహితమైనది కాదు. గడచిన చాలా నెలలుగా, ప్రజాభిప్రాయం డిగోల్ ప్రభుత్వానికి అనుకూలంగా లేదు. నిజానికి, ప్రతికూలంగా వున్నదనే చెప్పాలి. గడచిన ఫిబ్రవరిలో జరిగిన సంఘటనలు ఫ్రెంచి ప్రజల మనస్సులపై - పారిస్‌లోనే కాదు, ఇతరత్రా కూడా— చెరగని ముద్ర వేశాయి. అల్జీరియాలో యుద్ధాన్ని మంత్రదండంలో "హూష్" అని అంతంచేసిన ఐంద్రజాలికుడుగా డిగోల్‌ను ఎవరూ పరిగణించడంలేదు. ఎందుకంటే ఈ యుద్ధంలో, చనిపోయిన ఫ్రెంచి పౌజులను లెక్కలోకి తీసుకోకుండానే, సుమారు 17 వేలమందిదాకా సైనికులే నిహతులయ్యారు. ఇక ధనవ్యయం 350 కోట్ల పౌనుదాకా అయింది. అందుచేత ఈ యుద్ధాన్ని ఎప్పుడో అంతంచేసి పుచ్చవలసిందన్న అసంతృప్తే ప్రజలంగా వున్నది. ఇప్పుడు యుద్ధాన్ని విరమించడానికి కూడా కారణం, ఫ్రెంచి ప్రభుత్వానికి కలిగిన హృదయ పరివర్తనం కానే కాదని, సంఘటనల ఒత్తిడి, ప్రజాభిప్రాయ ప్రాబల్యం- ఇవే కారణమని అంతా భావిస్తున్నారు. కమ్యూనిస్టులు ఈ ముక్క

ఆ సభలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానం యిది: 1958 లో గద్దెనెక్కిన ప్రభుత్వం అన్యాయంగా గద్దెను ఆక్రమించింది. ఆ ప్రభుత్వం పలుసార్లు విశ్వాసఘాతంగా, రిపబ్లికన్ నీతికి విరుద్ధంగా ప్రవర్తించింది. అందుచేత ఇప్పటి ప్రభుత్వంనుంచి ప్రజాస్వామిక ప్రభుత్వానికి మారడానికి ఎట్టి పరిస్థితులు అవసరమో ఇకనుంచి అంతా ఆలోచించాలి. ఆ మార్పు జరిగే సంధి దశలో ఎట్టి ప్రభుత్వం వుండాలనేది పరిశీలించాలి ప్రజాశక్తుల, ప్రజాస్వామిక వర్గాల ఆమోదంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమే దేశాన్ని ఆ సంధిదశలో ముందుకు నడిపించగలదు. అల్జీరియాలో జరిగిన ఒడంబడికలను అమలు జరపడం, అంతర్యుద్ధాన్ని నివారించడం, సైన్యంలో అవిధేయంగా వున్న వారిని తొలగించడం, ప్రజాస్వామ్యాన్ని, రిపబ్లికన్ స్వేచ్ఛను తిరిగి స్థాపించడం, ఈ లక్ష్యంకై శక్తినంతటిని కేంద్రీకరించి పనిచేయడం - ఇవీ సంధి దశలో ఏర్పడిన ప్రభుత్వం చేయవలసిన పనులు.

ఇలాంటి తీర్మానాన్ని లియో పిగారెడ్ (కమ్యూనిస్టు), లీన్‌హార్ట్ (నేషనల్ అసెంబ్లీలోని సోషలిస్టు వర్గం అధ్యక్షుడు). మెండిస్ ఫ్రాన్సు, స్టిబ్ (యునైటెడ్ సోషలిస్టుపార్టీ సభ్యుడు) వంటి విభిన్న పక్షాలవారు అంగీకరించి ఆమోదించారంటే, ఐదవ రిపబ్లిక్‌లో రాజకీయ వాతావరణం ఎలా వున్నదో ఊహించవచ్చు. ఏదో పెద్ద మార్పు రాబోతున్నదని, ఆ మార్పును కొంతకాలంపాటు నిరోధించగలిగినా, అసలు రాకుండా చేయడం ఎవరి తరమూ కాదని స్పష్ట మవుతున్నది.

తాను మరచినా తనను మరువని అదృష్టం

హైదరాబాద్‌లో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 15— ఒక పోలీసు అధికారి రెండు సంవత్సరాల క్రితం పొదుపు ఉద్యమానికి 100 రూపాయిలు కట్టి ఆ విషయాన్ని అప్పుడే మరచిపోగా ఆయనకు అప్పుడే పదివేల రూపాయిల బహుమతి లభించిన సంగతి ఇక్కడ తెలియవచ్చింది.

అసలు కథన మేమిటంటే అస్తానా అనుపేరుగల ఆ పోలీసు అధికారి 1960 లో నూరు రూపాయిల డినామినేషన్ ఒకదానిని కొని దానిని పెట్టెలోవేసి, ఆ విషయాన్ని మరిచిపోయారట.

గతవారం ఆయన భార్య బడాబజారు వెళ్ళి ఏవో కొన్ని వస్తువులను కొని, పాత పత్రికలలో పొట్లం కట్టించుకొని తెచ్చిందట.

పోలీసు అధికారి ఆఫీసునుంచి వచ్చిన తర్వాత ఆ పత్రికలను తీసుకొని, చూస్తూ వుండగా ప్రైజ్ బాండ్ల నెంబర్లు కనపడినవట. ఇంతలో ఆయన మనస్సుకు ఏదో తట్టి, తన నెంబరును తీసుకొనివచ్చి వీటిలో పోల్చిచూడగా అదృష్టం ఆయనను వరించి, స్మృతిపథంనుంచి ఏనాదో తప్పిపోయిన ఆయన నెంబరు పదివేల బహుమతుల సంఖ్యలలో వున్నదట.

అంతట ఆయన పోస్టల్ అధికారులవద్దకు వెళ్ళి, వారికి ఈ విషయం తెలియజేయగా చాలా కాలం అయినదని, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అనుమతి పొందిన తర్వాత ఆయనకు బహుమతి లభించగలదని హామీనిచ్చారట.

ఇది ఇలా వుండగా, అప్పుడే ఆయన మిత్రులు చే బదులు ఇవ్వవలసిందిగా ఆయనచుట్టూ మూగుతున్నారట.

సోషలిస్టు శక్తుల సమైక్యానికి కృషి

శ్రీ రాజ్ నారాయణ్ వివరణ

లక్నో, ఏప్రిల్ 14—సోషలిస్టుపార్టీ చెయిర్మన్ శ్రీ రాజ్ నారాయణ్ నేడిక్కడ మాట్లాడుతూ దేశంలో సోషలిస్టు శక్తుల సమైక్యాన్ని కోరుతున్నవారిలో తానొకణ్ణి అని ఉద్ఘాటించారు.

సోషలిస్టు సమైక్యానికి ప్రతి బంధకాలు కల్పిస్తున్న వివిధ రాజకీయ పక్షాలలోని లోపాలను తాను ప్రస్తుతం వివరిస్తున్నట్టు, ఈ వరకే కొన్ని పార్టీల సభ్యులతో తాను ఇష్టాగోష్ఠి పూర్వకంగా చర్చలు జరిపినట్టు శ్రీ నారాయణ్ తెలియజేశారు.

ప్రజా సోషలిస్టు పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, జనసంఘాల గురించి ప్రస్తావించగా, ప్రజా సోషలిస్టులలో చాలమంది సోషలిస్టు పార్టీ కార్యక్రమాన్ని అంగీకరిస్తున్నారని, ఇక వైరుధ్యం ఎక్కడ వున్నదో తనకు తెలియదని శ్రీ నారాయణ బదులు చెప్పారు.

కమ్యూనిస్టుల విషయంలో వారి అంతర్జాతీయ విధానంతో, నియంతృత్వ వైఖరితో తాను ఏకీభవించజాలనని శ్రీ నారాయణ చెప్పారు.

గోవాలోని పోర్చుగీసు ఖైదీల తరలింపు

కరాచీకి లిస్బన్ రెండు నౌకలను పంపుతున్నదట

లిస్బన్, ఏప్రిల్ 15— గోవాలోని పోర్చుగీసు ఖైదీలను తరలించుకొని వెడతానికి ఈ నెలలో పోర్చుగీసు ప్రభుత్వం కరాచీకి రెండు నౌకలను పంపిస్తున్నదని మొన్న ఇక్కడ ప్రకటించారు.

మొదటి నౌక ఈ నెల 20 వ తేదీన ఇక్కడ బయలుదేరుతుంది. రెండవ నౌక మొజాంబిక్‌లో ఈ నెల 27 వ తేదీన బయలుదేరుతుంది

ఇవిగాక మరి రెండు నౌకలు కూడా త్వరలోనే కరాచీ వెడతాయని తెలియవచ్చింది.

పోర్చుగీసు ఖైదీలను గోవానుంచి కరాచీకి విమానాలద్వారా పంపించవలెనని లిస్బన్ ఇండియా ప్రభుత్వానికి సూచించిందని కూడా ఆ ప్రకటనలో వెల్లడించారు.

భారత సైన్యంలో గోవన్లకు అవకాశం

పరిశీలనకై పంజిమ్‌కు ఉన్నతాధికారి రాక

పంజిమ్, ఏప్రిల్ 15—దేశ రక్షణ దళాలలో గోవన్‌లను చేర్చుకొనడానికిగల అవకాశాలను గురించి పరిశీలించడానికి గాను భారత రక్షణ దళాలకు చెందిన ఒక ఉన్నతాధికారి ఇక్కడకు వచ్చారు.

ఈ ప్రాంతంలో గల నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి అధికారులు తలపెట్టిన చర్యలలో భారత సైన్యంలో గోవన్‌లను చేర్చుకొనాలనేది ఒకటి.

ఈ అధికారి అభ్యర్థులలో ఇంటర్వ్యూ చేసి, పై అధికారులకు తన సూచనలను నివేదిస్తారు.

పోర్చుగీసు పరిపాలనా కాలంలో రెండు వందలమంది అధికారులలో సహా 1,700 గోవన్‌లు ఆ సైన్యంలో వుండేవారు. గోవా విమోచనానంతరం వీరిని సైన్యంనుంచి రొలగించారు

వీరిలో కొందరను స్థానిక పోలీసు దళంలో చేర్చుకొనవచ్చునని అధ

ఆంధ్రజ్యోతి పాడిపంటలు

వ్యవసాయ విజ్ఞానంలో కొత్త పోకడలు—5

అణు యుగంలో వ్యవసాయ శాస్త్ర పురోగతి

దినపత్రికలు చదివేవారు, న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ పరిశోధనా సంస్థ యందుగల 'గామాగార్డెను'ను గురించి తెలిసికొని వుంటారు. మల్లయుద్ధంలో ప్రవీణులైన 'గామా'కు, యీ 'గామాగార్డెను'కూ ఎట్టి సంబంధం లేదని తెలుసుకోవాల్సి వుంటుంది. అయితే యీ 'గామా' ఎవరు? ఈ 'గామా' ఒక కిరణం. ఈ కిరణాలు 'ఫిసన్ పార్టికిల్స్' నుంచిగానీ; 'గంధకం 35' అనే పదార్థాలనుంచిగానీ బయల్వెడలుతాయి.

1945 వ సంవత్సరంలో ద్వితీయ ప్రపంచ సంగ్రామ అంతిమదశలో, జపానుదేశపు హిరోషిమా నగరంపై 'అణుబాంబులు' అమెరికా వేసిన సంగతి, దానికి లక్షలాది ప్రజలు చనిపోవుటయో లేక వికలాంగులగుటయో,

డాక్టర్ గూడూరి వెంకటచలం, "రారావు"

ఎంతో ఆస్తి సర్వనాశన మగుటయూ జరిగిన సంగతి మన మింకా మర్చిపోలేదు. అందు మూలంగా "అణుశక్తి" అంటేనే అందరూ హడలిపోయారు. "అణుశక్తి" సర్వ వినాశనానికే కనిపెట్టబడినదని భావించాం. ఎంతో భయపడిపోయాం. కాని నేడు "అణుశక్తి" మానవోపయోగం కొరకే వినియోగించేటట్టు శాస్త్రజ్ఞులు అనేక మార్గాలను కనిపెట్టారు. వినాశనానికి గాకుండా మానవ కళ్యాణానికే ఈ "అణుశక్తి"ని వినియోగపర్చాలని మన ప్రధానమంత్రి పండిత జవహర్‌లాల్ ఆది నుంచి నొక్కి చెబుతూనేవున్నారు. ఇతర దేశాలలో ఈ "అణుశక్తి"ని మానవ కళ్యాణానికీ, అలాగే మానవ వినాశనానికీ వినియోగించుకొనేటట్టుగా పరిశోధనలు కొనసాగిస్తున్నప్పటికీ, మనదేశంలో మట్టుకు పండిత నెహ్రూ శాంతి సూత్రాలప్రకారం - మానవ కళ్యాణం కోసం 'అణుశక్తి' వినియోగించుకొనేందుకువీలుగా పరిశోధనలు కొనసాగించబడుతున్నాయి.

'అణుశక్తి'ని మానవ కళ్యాణంకోసం వినియోగించుకొనే మార్గాల నన్వేషించడానికి మనదేశంలో బొంబాయి నగరంలో 'ట్రాంబే' ప్రాంతమందు, ఒక పెద్ద అణుశక్తి పరిశోధనా సంస్థను అటామిక్ ఎనర్జీ కమిషను వారి ఆధ్వర్యాన నడుపుతున్నారు. దీనికి ప్రొఫెసరు భాభా - చైర్మన్. ఇందులో అనేక విభాగాలున్నాయి. అందులో ఒకటి "బైలాజికలు డివిజను" మానవ కళ్యాణానికి అనువగు మార్గాలు యీ డివిజనులో అన్వేషించబడుతున్నాయి. ఈ డివిజను కృషి ఫలితమే "గామాగార్డెను." ఈ గామా గార్డెను చుట్టూరా చాలా ఎత్తయిన గోడలు కట్టబడి వుంటాయి. దీనిమధ్యలో ఒక ఎత్తైన (టవర్) గోపురంలాంటి కట్టడం వుంటుంది. ఇందులో, "కోబాల్ట 60", "సల్ఫరు 35" అను లోహ పదార్థాలను వేస్తారు. ఇందులోంచి గామా కిరణాలు బయల్వెడలుతాయి. ఈ గోపురంనుంచి దాదాపు 200 గజాల మేరవరకు ఈ కిరణాలు ప్రసరిస్తాయి. ఈ కిరణాలు తాకిన ప్రతిజీవి అచ మొక్కకానీయండి, జంతువు కానీయండి ఎన్నో మార్పులు చెందుతుంది. మన ఆంధ్ర దేశం నుంచి ఢిల్లీ వెళ్ళే రైతులు, తప్పకుండా ఈ గామా గార్డెను చూడాలని మా కోరిక: ఈ గామా గార్డెనులో రకరకాల మొక్కలు పెంచబడుతున్నాయి. వాటిమీద ఈ 'గామా కిరణాలు' ప్రసారిత మవుతుంటే, అవి ఎన్నో మార్పులు చెందుతూ వుంటాయి. ఆ మార్పులలో ఏ ఒక్కటైనా మనకు పనికివచ్చేటట్టుగావుంటే, ఆ మొక్కనుంచి విత్తనాలు తీసి పరీక్షిస్తారు. అక్కడ ఎర్ర గులాబీలు పూర్తిగా తెల్లగా అయిపోతాయి, అందులో కొన్ని ఎరుపు రంగు గులాబీలు పసుపు పచ్చటి వర్ణానికి మారతాయి. ఈ విధంగా పూవులలో యీ గామా కిరణాల ప్రభావంగా ఎన్నో రకాల మార్పులను తీసికొని రావడానికి వీలున్నది

ఈ కేంద్ర వ్యవసాయ పరిశోధనాసంస్థ యందు గల "గామా గార్డెను"లో మరో విజయం డాక్టర్ స్వామినాథన్, ఆయన బృందమూ సాధించగలిగారు. అదేమంటే, కొన్ని గోధుమరకాలలో గింజలకు 'చెరుకు' లేక 'ముప్పు'ండవు. ఈ 'ముప్పులేని' గోధుమ రకాలంత మంచివి కావని రైతుల వుద్దేశం. ఈ ముప్పున్న గోధుమ గింజలను పిట్టలు దూయలేవు. అందుచే ముప్పులేని గోధుమ రకాలనుంచి గింజలకు ముప్పుండే రకాలను సృష్టించే బాధ్యత డాక్టర్ స్వామినాథన్ ప్రభృతులు తీసుకున్నారు.

'గామా గార్డెను'లో ముప్పులేని గోధుమ రకాలను ఏత్తి, ఆ మొక్కలపై 'గామా కిరణాలను' ప్రసారింపచేశారు. దాంతో వాటినుంచి ముప్పున్న గింజలు పుట్టాయి. ఈ విధంగా పుట్టినదానికి యన్. పి. 799 అను పేరుపెట్టారు. ఇది అత్యధిక దిగుబడి నిస్తున్నది. ఈ రకానికే ఈమధ్య యన్.పి. 836 అను పేరుపెట్టారు.

ఇక 'ఐసోటోపు' లనే వాటిని వ్యవసాయం విషయంలో ఏ విధంగా రైతు లోకానికి లాభం ఒనగూర్చేటట్టు కృషి చేస్తున్నారో తెలుసుకుందాం. మన శరీరంలోని అంతర్గతభాగాలు ఎలా వున్నాయో తెలిసికోడానికి నేడు మనం 'ఎక్స్‌రే ఫొటోలు' తీయించుకుంటున్నాం. అలాగే మొక్కలలోని అంతర్గత విషయాలను ముఖ్యంగా వాటిలో లోపించే పదార్థా లేమిటో తెలిసికోడానికి నేడు 'ఐసోటోపు'లను శాస్త్రజ్ఞులు వినియోగిస్తున్నారు.

ఒక మొక్కలో ఒక పదార్థం లోపించి వుందా, లేదా, ఎంతవరకు లోపించింది అనేది తెలిసికోడానికి ఒక ప్రత్యేక రకమైన రేడియో యాక్టివ్ ఎలిమెంటును అందులోకి జొనిపిస్తారు. "గీగీ కౌంటరు" అనే చిన్న చిన్న అణుశక్తి ప్రసారాలను కొలిచే సాధనంతో దీనిని కొలుస్తారు. ఉదాహరణకు మొక్కలలో నత్రజని తక్కువగా నున్నదీ, భాస్వరం తక్కువగా నున్నదీ - అలాగే మరే యితర పదార్థం తక్కువగానున్నదీ ఈ రేడియో ఐసో టోపులద్వారా కొల్చి, ఆ తరుగుమేర ఎరువులను వేయడానికి వీలు పడుతుంది. అమెరికాలోని రైతులు - తమ పైరులకు గల ఆహారలోపాన్ని ఈ పద్ధతి ద్వారా యిట్టే తెలుసుకొని, అవసరమున్నంత మేర ఎరువులను వేసి, అధిక లాభాలు పొందుతున్నారు.

గాజుగొట్టాల (టెస్టుట్యూబ్) పిల్లలను గురించి, అలాగే గాజుగొట్టాల దూడలను గురించి మీరు వినే వుంటారు. అడమనిషి లేక ఆడజంతువు గర్భం దాల్చిన వెంటనే ఆ చిరుపిండాన్ని వెలుపలికి తీసి, గాజుగొట్టాలలో నుంచి ఆ తర్వాత గర్భిణీ లేక చూడికాలంమేర కృత్రిమంగా పెంగనిచ్చి, తర్వాత బయటికి తిన్తారు. అంటే ఒక స్త్రీ గర్భం దాల్చిన వెంటనే, ఆ పిండం ఆమె గర్భంలోనే పెరగనక్కరలేదు. ఆ తల్లి నవమాసాలూ మోయనవసరంలేదు. ఆడవారికి ఎంత తేలిక! ఈ పద్ధతినే మొక్కలలో కూడా ప్రయోగించి ఫలితాలు పొందగలిగారు. రెండు రకాలమధ్య సంకర మేర్పరచినపుడు, వాటికి ఫలీకరణం జరిగినప్పటికీ, లోని అండానికి సరియైన ఆహారం అందకపోవుటవలన, ఆ అండం వృద్ధి చెందకపోయే ప్రమాద మున్నది. కానీ యీ రోజులలో ఆలాంటి అండాన్ని బయటకుతీసి అది పెరిగి వృద్ధి అయ్యే పదార్థంలో వుంచి పెంచకల్గుతున్నారు. రెండు మొక్కల మధ్య ఫలీకరణం సాధించుట యిదివరకు కష్టసాధ్యమైనప్పటికి. నేటి శాస్త్రాభివృద్ధి ఫలితంగా రెండు వేరువేరు కుదుళ్ళకు చెందిన మొక్కలమధ్య సఫలీకృత సంకర మేర్పరచుటలో శాస్త్రజ్ఞులు విజయం సాధించారు. దీనికొక ఉదాహరణ — ఒక కుటుంబంలోని రెండు వేర్వేరు ఉపకుటుంబాలకు, లేక కుదుళ్లకు చెందిన 'జ్యాట్' నారమొక్కలకు సంధాన మేర్పరచి, సఫలీకృతులయ్యారు. 50 సంవత్సరాలనుంచి ఈ రెండు రకాల మధ్య సంధాన మేర్పరచడానికి ఎంతోమంది కృషి చేసి విఫలులయ్యారు. కాని నేటి శాస్త్రజ్ఞులు ఆ అణుశక్తి పుణ్యమాఅంటూ ఈ రెంటికి సంధాన మేర్పరచగలిగారు. తత్ఫలితంగా ఉత్తమోత్తమ గుణగణాదులు కలిగిన కక్కని 'జ్యాట్' రకము పుట్టింది. ఈ రకపు నార పొడవు విషయంలోనూ, తపకులోనూ, రంగులోనూ, నాణ్యతలోనూ ఈ కొత్తరకం తల్లిదండ్రుల తలలను తన్నివేసిందనే చెప్పాలి. ఈ విధంగా 'అణుశక్తి' నేడు వ్యవసాయరంగంలో ఎన్నో విప్లవకరమైన మార్పులను కొనివస్తున్నది:



గత జనవరిలో పోతంగల్ గ్రామంలో జరిగిన నిజామాబాద్ జిల్లా పశుప్రదర్శనంలో ప్రథమ బహుమతి పొందిన ఒంగోలు జాతి కోడెదూడ. ఇది ఎట్తొండ గ్రామస్తులు శ్రీ రామినేని వెంకట్రామయ్య గారికి చెందిన కోడె. 1961 రాష్ట్ర పశుప్రదర్శనంలో కూడా దీనికి ప్రథమ బహుమతి లభించింది

పశువైద్యం

"అభినవ సహదేవ" స్వర్గీయ యేజెళ్ల శ్రీరాములు చౌదరి

ప్రతి యింటిలోను అవాలను వాడుతారు. మామిడికాయ, నారదబ్బకాయ పచ్చడిలో అవాలువేస్తే, రుచే కాకుండా ఏ రోగం చేయదు. అందుచేత పశువులకు కడుపుబ్బుచేసినా దొమ్మ తగిలినా కొంతమంది రైతులు మామిడికాయ పచ్చడిని లోపలికి పెడతారు. అవాలను పశువులకు వాడే బలవర్ధక ఔషధాలలో కలిపి వాడుతారు. అవాల పట్టును మానవులకు వలెనే పశువులకువచ్చే న్యూమోనియా మున్నగు రోగాలలోవచ్చే వాపులకు పట్టువేసి, వుంచవచ్చును. మలిమిడి సోకి కాలిగుత్తి వాచినపుడు చిత్రమూలం వేరులో అవాలువేసి నూరి, ఒకటి రెండు కట్లు తేలికగా కడితే వాపుతీసి బాధ తగ్గుతుంది.

* * *

మన వ్యవసాయమునకు పశు సంపద వెన్నెముక కినుక. వాటి సంరక్షణయందు ఎక్కువ శ్రద్ధ వహించవలెను. మన ఆంధ్రప్రదేశ్ తోటి రాష్ట్రాలలో మేలు జంతి కావాలంటే మనము పశు సంపదను వృద్ధిచేయాలి ఇందులకు ప్రతి రైతు స్వయంగా పశు పోషణను కావించాలి. రోజూ పశువులకు తెలకపిండి పౌను, మంచిచలుడు, చిట్టు కలిపిన మిశ్రమము పౌను, ప్రత్తిగింజలు పౌను, వేయించిన మెంతిపిండి రెండు తులాలు. మెత్తని పుప్పు కలిపి పెట్టవలెను. వీటిలో నాలుగు తెల్లనీరుల్లిపాయలను కూడా తరిగిపెట్టుటవలన తిన్నితిండి జీర్ణం అవుతుంది.

* * *

పశువులకు గాలి కుంటు వీర్రంగా సంభవించితే, నాల్గు దెక్కల మధ్య పుట్టి బొబ్బలు బొబ్బలుగా అయి చితుకుతుంది నోరు వేడిచేత పూడి నోటిలో పుండ్లు పడతాయి. ఆ జ్వరం క్రమక్రమంగా తగ్గక, హఠాత్తుగా ఒక్కసారి తగ్గుట వలన నాళములయందు రక్తము చిక్కబడి జఠరాగ్ని మందగించి శ్లేష్మ సంబంధం జాస్తిగా కలిగి శ్వాసవస్తుంది. శరీరంపై వుండే రోమములు పూర్వపు రూపము మారి నలుపునకు తిరుగగలవు. ఎండ వేడిమికి, పనిపాట్లకు పనికిరాని పశువై చెడిపోతుంది. సహదేవ పశువైద్య శాస్త్రంలో దీనికి జంబుకావాతమని పేరున్నది.

ఈ జాడ్యం తగిలిన పశువును ఆరంభంలో జాగ్రత్తగా కాపాడితే చాల వరకు రోగం నుంచి విముక్తి అవగలదు. జంబుకావాతము కలిగిన పశువునకు ఈ క్రింద చెప్పిన చికిత్సలను చేయవచ్చును. దీనినే సక్కోడు అనికూడా అంటారు.

(1) తెల్ల నీరుల్లిపాయలు రెండు వీశెలు, రెండు సొరకాయలు, తప్పెడు గోంగూర, రెండు సోలలు మెత్తని పుప్పు, అల్లపు కొమ్ములు పావు వీశె, పసుపు సోలెడు, ఎండు కొబ్బరి వీశెడు, తాటి బెల్లం నాల్గు వీశెలు, పులవపిండి కుంచెడు బాగుగా నూరి కుండలో వుంచి రోజూ కొబ్బరికాయంత పరిమాణం వుదయాన తినిపించాలి.

మధ్యాహ్న సమయాలలో అన్నభేది రెండు తులాలు, నేలవేము నాలుగు తులాలు వేయించిన విషముష్టి గింజల చూర్ణం నాలుగు తులాలు చూర్ణము చేసి పులి మజ్జిగ శేరు కలిపి ఇవ్వాలి.

సాయంకాలాన, మజ్జిగలో సొరకాయ బద్దలను నానవేసి దానిలో కొంచెం ఉప్పు కలిపి తినిపించాలి. ఈవిధంగా కొన్ని రోజులు చేస్తే గుణం కనపడగలదు.

* * *

పశువులకు కలుగు వ్యాధులు తెలుసుకొనుట మనకు కష్టసాధ్యము. శాస్త్రము చదివినా చదువకపోయినా. ప్రత్యక్షానుభవం లేని వైద్యం ప్రయాస కల్గింపకమానదు వ్యాధి కలిగిన పశువుయొక్క గత దిన గ్రాసముల దోషములగురించి, దేహపరిస్థితి గురించి బాగా పరిశోధించి, చల్లగావున్నది, వేడిగా వున్నది, శ్వాసలు పూర్వపు స్థితికన్న మారినది ఎరిగి, వర్షకాల, శీతాకాల, వేసవికాలాలను క్రమము నెరిగి అందుకు తగిన అనుపానగుణం, వ్యాధిగుణం ఏకీభావం చేస్తే నిజంగా వ్యాధులు కుదరగలవు

* * *

పశువు కంటి నుంచి నిత్యం నీరు కారుతూ, నల్లని రోమములు కలిగి, నడుస్తున్నప్పుడు, పనిపాటలయందు, కర్ర ఎత్తి కొట్టబోయినపుడు వెన్నువంచే కోడెలు ఏ రంగులోవున్నా తప్పక ఒంటివి అవుతాయి.

డాక్టర్ రామకృష్ణ సలహాలు

పాఠకులు పంపిన ప్రశ్నలకు తెనాలి ఆంధ్ర ఆయుర్వేద పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యేజెళ్ల రామకృష్ణ ఈ క్రింది సమాధానాలు పంపించారు.

మన్నెమాల శ్రీనివాసులురెడ్డి,
కొత్తపాళెం.

ప్రశ్న: నాకు రెండు బర్రెలు కిలవు ఒకటి దిశంబరు నవ తేదీన ఈనినది. అది మేత తినుటలేదు. దూడను కుడువనిచ్చుట లేదు. అందరు వాతము అని చెప్పుచున్నారు. దానికి ఏమిచేయమందురో తెల్పప్రార్థన

సమాధానం: ఉదయాన గిద్దెడు గోధుమలను వేయించి జావకాచిన గోధుమ జావ శేరు, గిద్దెడు పేరినెయ్యి, ఇంగువ ఒక తులం కలిపిపెట్టండి.

సాయంకాలమున తెలకపిండి పావువీశె, పచ్చికొబ్బరిపాలు అరశోం, అల్లపురసము అరగిద్ద, శనగలు పచ్చివి శోలెడు మెంతులు గుప్పెడు, ఉప్పు శోలెడు, కలిపి నానవేసి రుబ్బి పెట్టండి. ఇట్లా రోజు రెండు పూటలూ 10 రోజులు చేయండి.

ఎం. వి రామినాయుడు,
రాపిపలస.

ప్రశ్న: నా దున్న గత దిశంబరు నెలలో పరిచేసు నుంచి బండిరో వస్తూవుండగా బండి ఒక చెరువులో పడినందువలన ముందుకాలు జబ్బపైనున్న చిప్ప జారిపోయి, సుమారు నెలదినములు పూర్తిగా కాలు యెత్తివేసి మూడు కాళ్ళతో నడుస్తూ వుండేది. తరువాత కాలు మోపుతూ నడుస్తూ వున్నది. కొన్ని సాధనముల వలన నొప్పి పూర్తిగా పోయినది. చిప్పకు ఇరువైపులా ఎముకలున్నవి కాని మధ్య భాగానున్నది. చిప్ప దిగువనున్న జబ్బకాలు వాచినట్లున్నది కాని నొప్పిలేదు. గాన తమరు పైన చెప్పిన చిప్పకు ఏదైనా మంచి ఔషధం తెలుపవలెను. దున్న ప్రస్తుతం నాలుగు కాళ్ళతో నడుస్తూంది కాని ముందుకాలు విపరీతంగా కుంటుతూ వున్నది.

సమాధానము: ముందుగా ఆ కాలి మీద మూపురం మొదలు మోకాలివరకు వేడినీళ్ళు పోస్తూ దిగజారగొట్టి, తడి ఆరిన పిమ్మట వెన్నపూసతో దిగత్రోమి, నువ్వులనూనె, ఆముదము, గంగసింధూరం, కలిపి చిప్పదగ్గర పూయవలెను. సాయంకాలమున వేడిగంజిలో ఉప్పువేసి గుడ్డను ముంచి ఆకట కాపులు తీయవలెను.

బి అచ్యుతరావు,
విజయవాడ.

ప్రశ్న: మా కుక్కకు పదిరోజుల క్రితం పొట్టకు నీరువచ్చి, బాగా ఉబ్బినది. దీని వయస్సు సుమారు ఆరు నెలలు ఉంటుంది. కనుక దయచేసి నివారణోపాయము తెలుపవలెను.

సమాధానం: క్యారట్‌దుంప రసము, నిమ్మకాయరసముకలిపి రోజూ వుదయాన త్రాగించండి. పై పొట్టకు తమలపాకులకు ఆముదము రాసి వేడిచేసి పొట్టకు రోజూ కట్టండి. ఇట్లా రోజు నిత్యం వుదయాన చేయండి.

ఎమ్. కిషన్‌రావు
కోడూరు, (వరంగల్లు జిల్లా).

ప్రశ్న: మా దున్న సుమారు ఎనిమిదేళ్ళ వయసు కలిగినది. ఈ క్రింది విధముగా బాధపడుతున్నది.

1. కడుపులో గాలినిండి రెండు మూడు రోజుల కొకసారి తిత్తివలె అవుతున్నది.

2. మలబద్ధకముగా వున్నది, ఎప్పుడైనా పేదవేసినయెడల గట్టిగా పిడచవలె వాసనగా, రంగుగా, బంకవలె వేస్తున్నది. వ్యాధి మొదటి దశలో పల్చగా నీళ్ళవలె వేసేంది.

3 అరమేత మేస్తున్నది.

4. దున్న రోజురోజుకు బలహీనముగా అవుతున్నది.

సమాధానం: రోజు వుదయాన ఇంగువ ఒక తులం, అల్లపురసము రెండు బొన్సులు, నిమ్మకాయరసం గిద్దెడు, చింతపండు పులుసు సోలెడు, సారాయి పది చుక్కలు, తమలపాకుల రసము అరగిద్ద, ఎండుమిర్చి కషాయం అరసోలకలిపి ఉదయాన త్రాగించండి. ఇట్లా 10 రోజులు చేయండి.

డి మాల్యాద్రిరెడ్డి,
బ్రాహ్మణక్రాక అగ్రహారము.
(నెల్లూరుజిల్లా).

ప్రశ్న: మాకు ఎనిమిదేళ్ళ వయస్సు గల ఒక ఎద్దు వున్నది. దానికి ఏమి పిండిపెట్టినను మంచి మేత మేసినను సత్తువ రావడంలేదు. ఈ ఎద్దుసుమారు రు. 800-00 ఖరీదుగల ఎద్దు. దీనివంటి మీద "ఎండలు" ఉన్నవి. అది ఏదాదిక్రితము ఎంత బరువు వేసినా లెక్కపెట్టక లాగేది. ఇప్పుడు బరువు లాగుటలేదు. మేము ఎంతమేపినా సత్తువ రాలేదు. బాగా నడుచుటలేదు. దీని నివారణోపాయము మాకు తెలియ చెప్ప గోర్తాను.

సమాధానం: వులవ గుగ్గిళ్ళ నాలుగు సోలలు, ఎండుకొబ్బరి గుప్పెడు, అల్లపు కొమ్ములు ఐదు, పుప్పు అరసోల, తాటి బెల్లము తగినంత, నీరుల్లిపాయలు ఎనిమిది దాగుగా దంచి వుదయాన పెట్టండి.

సాయంకాలమున తెలకపిండి వీశెడు, పాలు రెండుశేర్లు కలిపి నానవేసి పెట్టండి. ఇట్లా పక్షం రోజులు చేయండి.

ఆర్. ప్రతాపరెడ్డి,
నర్సాపురం.

ప్రశ్న: (1) మా నాలుగైదు ఎద్దులకు పుడుగు తొలచి రక్తం స్రవిస్తున్నది. ఆ రక్త స్రావాన్ని ఆపుటకు, పుడుగులు పోవుటకు చికిత్స వ్రాయండి.

(2) పశువుల నాడులకు చికిత్సఏమిటి?

సమాధానం: (1) చేదుజీలకర్ర ఒక తులము, నిమ్మకాయ రసము గిద్దెడు, చింతపండు పులుసు సోలెడు కలిపి లోపలికి ఉదయాన త్రాగించి, పుడుగు తొలచి రక్తము కారుతున్న బోట్ల ఉప్పు, వస కలిపి నూరి ఆ పొడిని అక్కడ అద్దండి. ఇట్లా రోజూ చేయండి. పది రోజులు చేయండి. తగ్గగలదు.

సమా: (2) పశువులు నాడు తినినపుడు "ఉంగిడి" తగిలినది అని అంటారు. దీనికి నల్లేరు, చింతపండు పులుసు కలిపిపెట్టండి. లేక. నిమ్మకాయల రసము త్రాగించండి. లేక నారింజకాయల రసము త్రాగించండి. పై చికిత్సలలో ఏదో ఒకటి వాడవచ్చు.

పామర్తి వీరరాఘవులు,
పెడన.

ప్రశ్న 1. మా దూడకు కళ్ళనుంచి పుసులు, నీరు కారుతున్నవి. దీనికి నివారణ మార్గము తెలుపవలెను.

ప్రశ్న: 2. గేదెకు కిన్నులో పుప్పు వేసినది. నివారణకు మార్గము తెలుపవలెను.

ప్రశ్న: 3. గేదె యీని పదిరోజులయినది. చేపు సరిగాలేదు. పుండి వుండి పురుకలుగా దింపుతూంది.

సమాధానము: (1) కళ్ళను ఉప్పునీటితో కడిగి, గుడ్డతో పుసులను తుడిచివేసి, వెన్నపూస, ఉప్పు, పసుపు, పటికపొడి సమాన భాగాలుగాకలిపి, రెండు కళ్ళలోను ఉదయానపెట్టి కళ్ళకు పసుపు గుడ్డను కట్టండి. లోపలికి ఇంగువ అరతులము, అల్లపురసం బొన్సు కలిపి త్రాగించండి, ఇట్లా వారం రోజులు చేయండి.

సమాధానం: (2) గేదె కంటి పుప్పుకు బొందాకు పసరులో మిరియపుగింజ అరగదీసి, దానిలో కొంచెం మెత్తని ఉప్పు, ములగపువ్వు రసముకలిపి కాటుకవలెచేసి పుప్పువేసిన కళ్ళలోపెట్టి పసుపు గుడ్డను కట్టాలి.

సమాధానం (3): రోజు వుదయాన గిద్దెడు గోధుమలను వేయించి జావకాచిన గోధుమ జావ రెండు శేర్లు, పేరినెయ్యి గిద్దెడు, అల్లపు రసము గిద్దెడు కలిపి త్రాగించాలి.

సాయంకాలమున తెలకపిండి పావువీశె, కొబ్బరిపిండి పావువీశె, మెంతులు గిద్దెడు, పచ్చిశనగలు శోలెడు, పుప్పు సోలెడు కలిపి నానవేసి రుబ్బిపెట్టండి. ఇట్లా పక్షం రోజులు

[మిగతా 2 వ పేజీలో]

ప్రశ్నలు : ప్రత్యుత్తరాలు

నిర్వహణ: డాక్టర్ గూడూరి వెంకటచలం

టి. బి. కె. మూర్తి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అక్కుపల్లి.

ప్రశ్న: మా పాఠశాల తోటలో ఎనిమిది నెలల క్రిందట వివిధ రకముల క్రోటాను కొమ్మలను పాతిపెట్టగా బ్రతికినవి. కాని అవి నేటికే చిగురించిన దశలోనే ఉన్నవి. పెరుగుదల లేదు. ప్రతి మొక్కకు చుట్టూ ఒక అడుగు విడిచిపెట్టి ఎరువు వేసి ప్రతి దినమూ నీరు పోయుచున్నాము. అవి ఏపుగా పెరుగవలెనన్న ఎటువంటి జాగ్రత్తలు తీసికొనవలెను?

సమాధానము: క్రోటాను కొమ్మలు వేరూనేటపుడు, చెద పురుగులేమైనా వేళ్ళను తినివేసి వుంటాయి. వేరు కట్టు సరిగా అభివృద్ధి చెందకపోవుట మూలంగానే ఆ మొక్కలు చిగిర్చిన తర్వాత వృద్ధిలోకి రాలేకపోతున్నాయని మా అనుమానం. అందుకు మొదట్లో అయిదుశాతం బి హెచ్ సి పొడిని కలిపితే మంచిది. "సిరిదెక్సు" అను హార్మోనులో యీ కొమ్మలను ముంచి నాటిన వేళ్ళు త్వరలో పుట్టి మొక్కలు బాగా పెరిగివస్తాయి. అదీ గాక యిలాంటి కొమ్మలను నాటినపుడు అవి బాగా ఆకులు తొడిగే వరకు, ఎండ వేళలందు వాటిపై నీడ కల్పించాలి.

ప్రశ్న: గులాబిరంగు పూలు పూసే గులాబిమొక్క ఎక్కువపూలు పూస్తుంది. కాని క్రమంగా పూలు గులాబింగునకు బదులు తెలుపు రంగుగా మారుటకు గల కారణమేమి? మరల గులాబి రంగుగా మారుటకు అవకాశమున్నదా?

సమాధానం: గులాబి పూల రంగులలో కలిగే మార్పుకు వేరే ప్రత్యేక కారణ లేవీలేవు. ఆయా రకాల గుణగణాలను బట్టి వుంటుంది. వాటి లక్షణమే అంత. పూవు ముడిపినకొలది రంగులు మారుతూవుంటాయి. లేత మొగ్గ ఎరుపు గులాబీ రంగునవుంది. పెద్దమొగ్గగా అభివృద్ధి చెందేటప్పటికి పసుపు పచ్చగా మారవచ్చు. తీరా విప్పారే సమయానికది తెలుపుకు మారవచ్చు. కాబట్టి యీ రంగులలోని మార్పు యావత్తూ ఆ రకం లేత లక్షణాలను బట్టి వుంటుంది. దీనికి మనం చేసేదేమీ లేదు.

వజ్రపు లక్ష్మణస్వామి,
తాతావారి కిట్టలి, శ్రీకాకుళం జిల్లా.

ప్రశ్న: మా పెరటిలో ఒక చింతచెట్టు కాయ అంగా మీదిరే సరికి పాడగుచున్నది. ఎందువలన? నివారణోపాయం తెలుపగోర్తాను.

సమాధానం: మీ చింతచెట్టు కాయలు పురుగులుపడి పుచ్చిపోతున్నాయో, లేక తెగులుతగిలి కుళ్ళిపోతున్నాయో తెలియవర్చలేదు. ఏమైనాగాని, మీ చింతకాయలకు పట్టిన తెగులును గాని, పురుగులను గాని నాశనం చేయదానికి పెట్టేఖర్చు శ్రమకుతగ్గ ఫలితం పొందలేరేమోనని నా అనుమానం. అయినా మీరు వివరాలు గనుక వ్రాస్తే తగు సమాధాన మీయగలను.

టి. నిర్మల,
కనుకుర్రు, గుంటూరుజిల్లా.

ప్రశ్న: మాది ఎర్రనేల. మా దొడ్లో ఒక రకమయిన మల్లెచెట్టు కలదు. అది మొగ్గగా ఉన్నప్పుడు చూస్తే మల్లెమొగ్గలాగా ఉంటుంది. విచ్చిన తరువాత దొంతర్లుగా, జాజిపువ్వు మోస్తరుగా ఉంటుంది. మంచి పరిమళం. ఇది పెట్టి అయిదు సంవత్సరాలయింది. తీగ బాగా అల్లుకున్నది. ఫిబ్రవరిలో ఆకు దూసి నీళ్ళు పోస్తాము. కాని ఏప్రిల్, మే నెలలలో కాని మొగ్గ వేయదు. అప్పుడుకూడా చాలా తక్కువగా పూస్తుంది. ఈ చెట్టు సకాలంలో బాగా పూయగలందులకు మార్గం చెప్పగోర్తాను.

సమాధానం: మీది దొంతరమల్లి అయి వుండవచ్చును. జనవరిమాసంలో ఆకులను దూసి, 15 రోజులపాటు నీరుపెట్టకుండా ఎండగట్టాలి. ఆ తర్వాత చిక్కు రొక్కుగా నున్న కొమ్మలను కత్తిరించి, ఒక తట్టెడు బాగా చివికిన పశువుల ఎరువు రెండు బొన్సులు (అయిదు తులాలు) సూపరు ఫాస్ఫేటువేసి నీరు పెట్టాలి. ఆ తర్వాత వారానికొకసారి విడవకుండా నీరుపెట్టాలి. ఈ విధంగా చేసినపుడే మీ మల్లెచెట్టు పూయడానికవకాశమున్నవి. మల్లె సాధారణంగా వేసవిలోనే పూతకు వస్తుంది. మిగతా కాలాలలో పూయదు.

ప్రశ్న: మా కొబ్బరిచెట్టు రెండేండ్లనుంచి కాస్తున్నది. ఒక నెలరోజులనుంచి పీచుతీసిన కొబ్బరికాయలంత పరిమాణంగల పిందెలు రాలిపోతున్నాయి. దీనికి నివారణోపాయం తెలుపగోర్తాను. కాయకు తొడిమ దగ్గర పెద్ద రంధ్రం వుంటున్నది.

సమాధానం: కొబ్బరికాయలు ముదరబోయే సమయంలో వాటికి ఎలుకలుపట్టి బొక్కలు పెడుతున్నాయేమోనని నా అనుమానం. ఎండు చేపలను గాని, ఉల్లిపాయలను గాని నూనెలో వేయించి, 'జింకుఫాస్ఫైడు' అనే మందును వాటిలో కలిపి, చెట్ల తలమీద మట్టల మొదళ్ళయందు అక్కడక్కడ కొద్ది కొద్దిగా వుంచిన, ఎలుకలది తిని చచ్చిపోతాయి. కాగా యీ మందుకు మన చేయి ఏమాత్రం తగలరాదు. అవి వాసనపట్టి ఆ మందును ముట్టుకోవు.

ప్రశ్న: మరొక కొబ్బరిచెట్టు 11 సంవత్సరాల వయస్సు గలది. కాయ సరిగా కాయదు. గెలకు 70 పిందెల వరకు వేస్తుంది. కాని అందులో అయిదు లేక ఆరు కాయల కంటె నిలవవు. చెట్టుకు పెంటపోగులోని మెత్తని మట్టి, జనపకట్టలు, నాగజెముడు, ఆపుడపుడు, అమ్మోనియా వేస్తున్నాము మాది రేగడినేల. కాపు నిలబడదానికేమి చేయాలో తెలుపగోర్తాను.

సమాధానం: ఒకవిధమైన బూజు తెగులు మూలంగా గెలలోని కొబ్బరిపిందెలు రాలిపోతాయి. అందుకుగాను బోర్డో మిశ్రమాన్ని సంవత్సరానికి రెండు లేక మూడు సార్లు కొబ్బరి చెట్టు తలపై పిచికారీ చేయించుట మంచిది

ప్రశ్న: పంచముఖి మందారచెట్లు మొగ్గలన్నీ రాలిపోతున్నాయి. మొగ్గ రేపటెల్లుండిలో విచ్చుతుందనగా రాలిపోతున్నది. పురుగేమీ కనపడడంలేదు. ఈ మొగ్గలు రాలకుండా సక్రమంగా పూసే మార్గం చెప్పగోర్తాను.

సమాధానం: ఇలాంటి ప్రశ్నకే ఇదివరకు రెండుమూడుసార్లు సమాధాన మిచ్చుట జరిగింది. చిన్న చిన్న పేలు మూలంగా పూవులు రాలిపోవడాని కాస్కారం వుంది. అలాగే పూవు తొడిమకు బూజుతెగులు పట్టి తొడిమలో సహా రాలిపోవచ్చు. లేదా ఆస్‌లా రకంలో మొగ్గ లెన్నివేసినా కొద్ది పూవులు మాత్రమే నిలబడే లక్షణం కలిగి వుండవచ్చును. పేలను నాశనం చేయడానికి ఎండ్రిను చల్లవచ్చును. బూజు తెగులు నివారణకు బోర్డో మిశ్రమం, లేక పంగికాపరు, లేక 'కుప్రోవిట్' లాంటి మందును పిచికారీ చేయవచ్చును.

గంటి భద్రం,
మండపేట, తూర్పు గోదావరి జిల్లా.

ప్రశ్న: మా పెరట్లో నాలుగు సంవత్సరాలక్రితం ఒక నారింజమొక్క నాటేము. అది నిరుడు కాపుకాయడం మొదలుపెట్టింది. సుమారు ఒక వందకాయలు కాసింది ఇంకొక నెలరోజులలో అవి ముదురుతాయనగా కాయలన్ని వడలి రాలిపోయాయి. ఆ తర్వాత పదిరోజులలో చెట్టంతా ఎండిపోయింది మరల చెట్టుచుట్టూరా వున్న కొమ్మలు చిగిర్చి పూతపూయడం ప్రారంభించాయి. కాని పైకొమ్మలు మాత్రం చ

"ఉత్తమ దేశభక్తుడు, సేవా దురంధరుడు"

శ్రీ విశ్వేశ్వరయ్యకు ప్రధాని నెహ్రూ జోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—

శ్రీ విశ్వేశ్వరయ్య పూర్ణ పురుషుడని, భారతదేశానికి, ప్రజానీకానికి ఆయన చేసిన సేవ అద్వితీయమని జోహార్ల నర్పిస్తూ ప్రధాని నెహ్రూ మైసూర్ ముఖ్యమంత్రికి ఒక సందేశం పంపారు.

ఈ సందేశంలో ప్రధాని ఇలా పేర్కొన్నారు:

"నేటి ఉదయం డాక్టర్ విశ్వేశ్వరయ్య పరమపదించారన్న వార్త విని చాలా విచారించాను.

"అయితే, ఆయన జీవితం పరిపూర్ణం. మన దేశీయులలో ఒకరు మనజాతికి అంతటి మహత్తర సేవచేయడం మనకు సంతోషదాయకం."

ప్రెసిడెంట్ ప్రసాద్ జోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14—డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిర్యాణంతో మన పారిశ్రామిక, ఆర్థిక, పరిపాలనారంగాలకు ఎనలేని సేవచేసిన ఒక మహనీయుని కోల్పోయామని సంతాపం ప్రకటిస్తూ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడొక ప్రకటన చేశారు.

ఫలవంతమైన, వివేకవంతమైన జీవితానికి ఆయన నిదర్శనమని రాష్ట్రపతి ప్రశంసించారు.

శ్రీ విశ్వేశ్వరయ్య పరిపూర్ణ జీవితాన్ని గడిపినా, ఆయన నిర్యాణం అందరికీ సంతాపం కలిగిస్తుందని రాష్ట్రపతి అన్నారు. శ్రీ విశ్వేశ్వరయ్య ఆత్మకు శాంతికలగాలని కోరుతూ, ఆయన కుటుంబానికి ప్రెసిడెంట్ ప్రసాద్ సానుభూతి వ్యక్తం చేశారు.

శ్రీ రాధాకృష్ణన్ సంతాపం

శ్రీ విశ్వేశ్వరయ్య దూరదృష్టిని, ప్రజాసేవాసక్తిని, సాంకేతిక నైపుణ్యం, భావనా పటిమలను ప్రశంసిస్తూ వైస్-ప్రెసిడెంట్ రాధాకృష్ణన్ నేడొక ప్రకటన చేశారు.

డాక్టర్ రాధాకృష్ణన్ తన ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

"డాక్టర్ విశ్వేశ్వరయ్య నిర్యాణవార్త విని చాలా విచారించాను. ఆయన అద్వితీయ దేశభక్తుడు. ప్రణాళికా బద్ధమైన ఆర్థిక వ్యవస్థను గురించి ప్రప్రథమంగా మనకు తెలియజేసింది ఆయనే.

"మైసూర్‌లోను, దేశంలోని ఇతర ప్రాంతాలలోను ఆయన సాధించిన సత్ఫలితాలు ఆయన దూరదృష్టికి, ప్రజాసేవాసక్తికి, సాంకేతిక నైపుణ్యానికి, భావన పటిమకు నిదర్శనాలు."

ఈ సందేశాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ మైసూర్ ప్రభుత్వానికి పంపారు.

మైసూర్ గవర్నర్ విచారం

డాక్టర్ విశ్వేశ్వరయ్య మృతికి విచారం వెలిబుచ్చుతూ మైసూర్ గవర్నర్ శ్రీ జయచామరాజ వడియార్ ఈ క్రింది ప్రకటన చేశారు.

డాక్టర్ విశ్వేశ్వరయ్య నిర్యాణ వార్త విని నేను చాలా విచారించాను. మైసూర్ రాష్ట్రం పునర్నిర్మాణానికి ఆయన అద్వితీయమైన సేవ చేశారు. ఇండియాను పారిశ్రామికీకరణ చేయడానికి ఆయన బృహత్తర పథకాన్ని రూపొందించారు.

ఆయన అస్తమయం వల్ల ఇండియా గొప్ప రాజనీతిజ్ఞుని, ఆర్థిక శాస్త్రవేత్తని, ఇంజనీర్‌ను కోల్పోయింది. ఆయన నిర్యాణం మైసూర్ రాష్ట్రానికే గాక మొత్తం దేశానికే తీరనిలోటు. ఆయన ఆత్మకు శాంతి కలుగుగాక.

మైసూరు ముఖ్యమంత్రి

శ్రీ విశ్వేశ్వరయ్య మృతివల్ల తమకు కలిగిన విచారం ఎంతటిదో పైకి వివరించడం సాధ్యం కాదని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి చెప్పారు.

ఆయన ఆధునిక మైసూరు రాష్ట్ర నిర్మాత అని, భారత దేశానికి కూడా ఆయన గణనీయమైన సేవ చేశారని, ఆయన నూరు సంవత్సరాలు పరిపూర్ణంగా గడిపారని నిజానికి ఇదే ఒక మహత్తర విజయమని ఆయన అన్నారు.

శ్రీ నిజలింగప్ప సంతాపం

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారి నిర్యాణ వార్త తనకు దిగ్భ్రాంతి కలిగించినదని తెలుపుతూ మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప ఒక ప్రకటన చేశారు.

భారతదేశ నిర్మాతలలో ఆయన ఒకరని, ఆయన అంతర్జాతీయ ఖ్యాతి వహించిన ఇంజనీరుమాత్రమేగాక పరిపాలనాదక్షుడని ప్రసిద్ధ రాజనీతిజ్ఞుడని, పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు రచించిన మేధావంతుడని శ్రీ నిజలింగప్ప ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ కృష్ణప్ప సానుతాపం

భారతరత్న విశ్వేశ్వరయ్యగారి నిర్యాణం తనకు చాలా విచారాన్ని కలిగించినదని పేర్కొంటూ మైసూరు రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఒక సంతాప ప్రకటన చేశారు.

అంబర్ చరఖాను ప్రచారంలోకి తేవడం ద్వారా సామాన్య ప్రజల దారిద్ర్యాన్ని తొలగించడానికి గాంధీజీ ఎలా యత్నించాడో అలాగే శ్రీ విశ్వేశ్వరయ్య లఘుపరిశ్రమలను ప్రచారానికి తేవడానికి, భీమా వ్యాపారాన్ని జాతీయం చేయడానికి గణనీయమైన కృషిచేశారని శ్రీ కృష్ణప్ప తెలిపారు.

శ్రీ చవాన్ విచారం

చిరకాలంపాటు దేశానికి అత్యంత ఉపయోగకరమైన సేవచేసినవిమ్మట శ్రీ విశ్వేశ్వరయ్య అస్తమించారని, మహారాష్ట్రలో నీటిపారుదల వ్యవస్థకు, లఘుపరిశ్రమల స్థాపనకు ఆయన పునాది వేసినందున ఆయన సాధించిన విజయంలో తమకు గర్వకారణమని తెలుపుతూ మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒక ప్రకటన చేశారు.

డాక్టర్ విశ్వేశ్వరయ్య జీవితం ఆదర్శప్రాయమైనదని కూడా ఆయన అన్నారు.

శ్రీ వెంకటకృష్ణయ్యర్

డాక్టర్ విశ్వేశ్వరయ్య అస్తమయం దేశానికి తీరనిలోటు అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇరిగేషన్ సలహాదారుగా వున్న శ్రీ ఎల్. వెంకటకృష్ణయ్యర్ పేర్కొన్నారు.

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ రిజర్వాయర్‌లు శ్రీ విశ్వేశ్వరయ్య ప్రతిభకు నిదర్శనాలేనని, ఇంజనీరు మంచి ప్రణాళికాకర్త కాగలదన్న అంశాన్ని ఆయన ప్రపంచానికి వెల్లడించారని వెంకట కృష్ణయ్యర్ అన్నారు.

శ్రీ సి. పి. రామస్వామి

డాక్టర్ విశ్వేశ్వరయ్యగారి నిర్యాణంవల్ల భారతావనికి, ముఖ్యంగా మైసూరుకు తీరని నష్టం సంభవించినదని డాక్టర్ సి. పి. రామస్వామి అయ్యర్ తెలిపారు.

ఆయన ప్రముఖ ఇంజనీరు మాత్రమేగాక గొప్ప దేశభక్తుడని, దేశంలో పారిశ్రామికశక్తిని ఆయనే ప్రారంభించారని శ్రీ రామస్వామి అయ్యర్ అన్నారు.

శ్రీ బిర్లా సంతాపం

శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య నిర్యాణానికి సంతాపం వెలిబుచ్చుతూ ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లా ఒక ప్రకటన చేశారు.

శ్రీ విశ్వేశ్వరయ్య అస్తమయంతో దేశంకోసమే జీవించి, దేశానికి గణనీయమైన సేవచేసిన ఒక మహనీయుని మనంకోల్పోయామని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. పి. జెయిన్ విచారం

భారతీయ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. పి. జెయిన్ ఒక ప్రకటనచేస్తూ శ్రీ విశ్వేశ్వరయ్య పూర్తిగా నూరు సంవత్సరాల కాలం జీవించిన ఇంజనీరుగాను, పరిపాలకుడుగాను, రాజనీతిజ్ఞుడుగాను దేశానికి మహత్తర సేవ చేశారన్నారు.

మైసూర్ మాజీ దివాన్

డాక్టర్ విశ్వేశ్వరయ్య మృతికి సంతాపం వెలిబుచ్చుతూ మైసూర్ మాజీ దివాన్ శ్రీ ఎన్. మాధవరావు ఒక ప్రకటన చేశారు.

శ్రీ విశ్వేశ్వరయ్య సాధించిన విజయాలు గణనీయమైనవని, తన కాయనతో అర్ధశతాబ్దంపైగా పరిచయం వున్నదని ఆయన దీనిలో తెలిపారు.

శ్రీ వీరేంద్రపాటిల్ జోహార్లు

మైసూరు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ ఒక ప్రకటన చేస్తూ శ్రీ విశ్వేశ్వరయ్య మేధాన్వితులని, నిస్వార్థ సేవకులని పేర్కొన్నారు.

దేశానికి, ముఖ్యంగా మైసూరుకు ఆయన చేసిన సేవ మరపురానిదని కూడా వీరేంద్రపాటిల్ చెప్పారు.

శ్రీ కె. సి. రెడ్డి

"ఇది జాతికి అత్యంత విషాదకరమైన సంఘటన" అని కేంద్రమంత్రి శ్రీ కె. సి. రెడ్డి తన సంతాపం వ్యక్తం చేశారు

డాక్టర్ విశ్వేశ్వరయ్య మహాదేశభక్తుడని, సాటిలేని పరిపాలనా దక్షుడని, భారతమాత పుత్రరత్నాలలో ఒకరని శ్రీ రెడ్డి జోహార్లర్పించారు

ఆయన దేశానికి చేసిన సేవ చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు.

బ్రిగేడియర్ కుమార్

శ్రీ విశ్వేశ్వరయ్య గారు ప్రసిద్ధ ఇంజనీరు మాత్రమే గాక ప్రముఖ రాజనీతిజ్ఞుడని, పరిపాలనాదక్షుడని పూనా ఇంజనీర్ల ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ బ్రిగేడియర్ పి. ఆర్. కుమార్ జోహార్లర్పించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి

శ్రీ విశ్వేశ్వరయ్య మృతివల్ల దేశానికి తీరనిలోటు కలిగినదని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ భగవంతరాయ్ మండ్లాయ్ అన్నారు.

ప్రముఖ ఇంజనీర్‌గాను, రాజనీతిజ్ఞుడుగాను, భారత ప్రజలు ఆయన నెప్పుడూ జ్ఞప్తిలో పుంచుకుంటారని కూడా ఆయన తెలిపారు.

ఆయన భారత మాతకు గర్వించదగిన పుత్రుడని మధ్యప్రదేశ్ విద్యామంత్రి డాక్టర్ శంకర దయాళ్ శర్మ అన్నారు.



ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్‌గారికి బందరులో కృష్ణాజిల్లా ఛేంబర్ ఆఫ్ కామర్స్‌వారు సన్మానం జరిపినప్పటి చిత్రం

స్వగ్రామంలో శ్రీ విశ్వేశ్వరయ్య అంత్య క్రియలు

శ్రీ విశ్వేశ్వరయ్య భౌతిక దేహాన్ని అంత్యక్రియల నిమిత్తం నేటి సాయంత్రం ఆయన జన్మస్థలమైన ముదెనహళ్ళికి తీసుకు వెళ్ళారు.

ప్రభుత్వ లాంఛనాలతో ఆయనకు అంత్యక్రియలు జరగాలని మైసూరు ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

ప్రభుత్వం నల్ల బోర్డరుగల ఒక అత్యవసర గెజెట్‌లో డాక్టర్ విశ్వేశ్వరయ్య మరణవార్తను ప్రచురించింది. రాష్ట్రంలో మంచి గంధపు నూనె ఫ్యాక్టరీస్థాపనకు డాక్టర్ విశ్వేశ్వరయ్యగారే కారకులైనందున ఆయన అంత్యక్రియలకు అవసరమైన మంచిగంధపు కర్రల సప్లయికి కూడా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

శ్రీ విశ్వేశ్వరయ్య భౌతికదేహాన్ని నగరంలోని వివిధ వీధులలో వూరేగిస్తూ తీసుకు వెళ్లారు ఆ దేహాన్ని లారీలోవుంచి వూరేగించారు.

వూరేగింపు సాగుతుండగా దారి కిరువైపులా వేలాది ప్రజలు నిశ్శబ్దంగా నిలబడి తమకు అత్యంత ప్రియతముడైన ఆ మహనీయునికి జోహార్లర్పించారు.

సాయంత్రం నాలుగు గంటలకు బెంగళూరులో బయలుదేరిన ఈ వూరేగింపు రాత్రి ఎనిమిదిన్నర గంటలకు ముదెనహళ్ళి చేరుకున్నది.

ముదెనహళ్ళి శివారులో పోలీసులు ఆ భౌతిక కాయాన్ని తీసుకుని శ్మశాన వాటికవరకు వూరేగింపుతో వెళ్ళారు.

శ్రీ విశ్వేశ్వరయ్యగారి మేనల్లుడు శ్రీ కృష్ణమూర్తి అంత్యక్రియలు నిర్వహించారు.

ఈ అంత్యక్రియలకు హాజరయ్యే నిమిత్తం బెంగళూరునుంచి కూడా వేలాది ప్రజలు ముదెనహళ్ళికి వచ్చారు.

శ్మశాన వాటికకు వచ్చినవారిలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. కంఠి, రెవిన్యూ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప ప్రభృతులున్నారు.

[1 వ పేజీ తరువాయి]

వచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్‌కు హెచ్చు వోట్లు పడినవని అంచనా వేస్తున్నారు.

కొత్తపేట మార్కెటు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్‌లో పోలింగ్ కొంచెం మందకొడిగా వున్నది. ఇక్కడకూడా కాంగ్రెస్‌కే మెజారిటీ వోట్లు పడిన వంటున్నారు.

భాస్కరరావు పేటలో కమ్యూనిస్టులకు హెచ్చువోట్లు పడినవని తెలుస్తున్నది. కృష్ణలంకలో ఉభయులకు చెరిసగం పడినట్టు తెలుస్తున్నది.

జెండాచెట్టు ప్రాంతంలోని పోలింగ్ స్టేషన్. పార్కురోడ్డులోని పోలింగ్ స్టేషన్‌లలో కాంగ్రెస్‌కు అత్యధికమైన వోట్లు పడినట్టు తెలుస్తున్నది.

రజకపేటలో కూడా కాంగ్రెస్‌కు ఎక్కువ వోట్లు పడినవి.

ఆరండలుపేటలో కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలకు చెరిసగం వోట్లు పడినవని తెలుస్తున్నది.

సీతారామపురంలో కమ్యూనిస్టు పార్టీకి ఎక్కువ వోట్లు పడినవట.

మొత్తం మీద పాత జిల్లాలో మాత్రం కాంగ్రెస్‌కు మంచి మెజారిటీ రావచ్చునని, ఇతరచోట్ల ఎక్కడైనా బలహీనంగా వున్నా, దాన్ని ఈ మెజారిటీ సర్దుబాటు చేస్తుందని అంటున్నారు.

బిషప్‌అజరయ్య హైస్కూలులోని స్టేషన్‌లో మధ్యాహ్నం మూడుగంటలకు ఒక బూత్‌లో పదకొండువందల వోట్లకు తొమ్మిదివందల వోట్లు పోలు అయినవి. శ్రీలబూత్‌లో 680 వోట్లకు 460 పోలు అయినవి ఇక్కడ పురుషుల బూత్‌లో మాత్రం 690 వోట్లకు 290 మాత్రమే పోలు అయినవి.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహమ్మదాలీ, టౌన్‌పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ పి. సుందరరామిరెడ్డి పట్టణమంతా తిరిగి, శాంతిభద్రతల పరిస్థితిని పరిశీలించారు.

గోవా ప్రజలలో కోరినవారికి పోర్చుగీసు పౌరస్వత్వం

లిస్బన్ సూచనకు ఢిల్లీ ఆమోదం

లిస్బన్, ఏప్రిల్ 14—

గోవా, దయ్యూ, డామన్‌లలోని పౌరులు పోర్చుగీసు పౌరస్వత్వం కావాలని కోరేవారికి దానిని ఇచ్చే విషయంలో ఇండియా, పోర్చుగీసు ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరిందని నేడిక్కడ ప్రకటించబడింది.

గోవా, దయ్యూ, డామన్‌లలోని పోర్చుగీసు, సివిల్, మిలిటరీ సిబ్బందిని లిస్బన్‌కు తరలించే విషయమై ఇండియా, పోర్చుగల్‌లను మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను జాతీయ సమాచారశాఖ సెక్రటేరియట్ నేడు పత్రికలకు విడుదల చేసింది

మే రెండవ తేదీన ఈ సిబ్బంది బొంబాయి నుంచి పోర్చుగల్‌కు బయలుదేరడానికి అంగీకారం కుదిరినట్టుకూడా ఆ ప్రకటనలోవుంది

గోవా, దయ్యూ, డామన్‌లలోని పౌరులు రాకపోకలకు స్వేచ్ఛ ఇవ్వడానికి, చరాస్తులకు రవాణా సౌకర్యాల కల్పించడానికి, బ్యాంకులలో డిపాజిట్టుచేసిన సొమ్ము ఉపసంహరించుకొనడానికి కూడా భారత ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు ప్రకటన తెలియజేసింది

పోర్చుగీసు వలసలలో నిర్బంధంలో వున్న భారతీయులు వలసలను సకాలంలో విడిచి వెళ్ళాలని, అది తాము ఇండియాకు పంపిన లేఖకు ఇండియా సమాధానం అందిన మూడు వారాలకు మించరాదని లిస్బన్ గత మార్చి ఆరవ తేదీన ఢిల్లీకి పంపిన లేఖలో పేర్కొన్నది.

ఇండియా ఈ నెల ఆరవ తేదీన పోర్చుగీసు ప్రభుత్వానికి ఈ కింది జవాబు ఇచ్చింది:

"మొజాంబిక్, తదితర పోర్చుగీసు వలసల భారతీయులు అక్కడ అనేకశతాబ్దాలనుంచి వర్తకం చేసుకొంటూ శాంతియుతంగా జీవిస్తున్నారు. కాబట్టి పోర్చుగీసు వలసలలో నిర్బంధంలోవున్న భారతీయులను సాధ్యమైనంత త్వరలో విడుదలచేసి వారి ఆస్తులను తిరిగి అప్పగించవలెనని ఇండియా తన సమాధానంలో అర్థించింది.

"మొజాంబిక్ తదితర పోర్చుగీసు వలసలలో వున్న ఇండియన్ ప్యాన్‌బోర్డు కిలిగి వున్నవారి విషయంలో ప్రస్తుతం అమలులో వున్న అంతర్జాతీయ సూత్రాలను పాటించవలెనని ఇండియా కోరింది".

శ్రీ ఎస్. నిజలింగప్ప

మైసూర్ అసెంబ్లీకి ఉపఎన్నికలో పోటీచేస్తారట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 — గడచిన జనరల్ ఎన్నికలలో ఓడిపోయిన మైసూర్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప అసెంబ్లీకి ఒక ఉపఎన్నికలో పోటీ చేస్తారు.

ఈ ప్రతిపాదనను కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడు ఆమోదించినట్టు తెలియవచ్చింది ఈ ఉపఎన్నికలో శ్రీ నిజలింగప్ప గెలిస్తే మైసూర్ ముఖ్యమంత్రి కాగలడని లాబీవర్గాలు వెల్లడించాయి.

శ్రీ నిజలింగప్ప బీజాపూర్ జిల్లాలోని బాగల్కోట్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీ చేయవచ్చునని మైసూర్ కాంగ్రెస్ వర్గాలు తెలియజేసినవి.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నేడిక్కడ జరిపిన సమావేశంలో మైసూరు, పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు వచ్చిన కొన్ని నామినేషన్‌లను పరిశీలించింది.

ఇండియాలో స్పెయిన్ కొత్త రాయబారి నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్—15 ఇండియాలో స్పెయిన్ దేశపురాయబారిగా సెనార్‌డాన్ పీలేగారియా ఓలే కొత్తగా నియమించబడినట్టు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

పార్లమెంటు కార్యక్రమంలో మార్పు

ముందు రైల్వే బడ్జెటుపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14 — మామూలు సంప్రదాయానికి విరుద్ధంగా పార్లమెంట్ ఉభయసభలు ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చకు బదులు రైల్వేబడ్జెట్‌పై చర్చజరుపుతాయి. కొత్త పార్లమెంట్ సమావేశం ఏప్రిల్ 18 వ తేదీన ప్రెసిడెంట్ ప్రసంగంతో ప్రారంభ మౌతుంది.

పార్లమెంట్ ఉభయ సభలలోను ప్రెసిడెంట్ ప్రసంగంపై చర్చలో ప్రధాని నెహ్రూ పాల్గొనడానికి వీలుగా పై మార్పు చేసినట్టు తెలియవచ్చింది.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం రైల్వే బడ్జెట్‌పై లోకసభలో ఏప్రిల్ 21వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు చర్చ జరుగుతుంది. రాజ్యసభలో ఏప్రిల్ 23వ తేదీనుంచి మూడు రోజులు చర్చ జరుగుతుంది రైల్వే బడ్జెట్ ఏప్రిల్ 19 వ తేదీన పార్లమెంట్‌కు సమర్పించబడుతుంది.

డాక్టర్ చెన్నారెడ్డికి అకస్మాత్తుగా సుస్తి

భద్రాచలం, ఏప్రిల్ 14—ఆంధ్రప్రదేశ్ ప్లానింగ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి గత రాత్రి ఎపెండిసైటిస్ వ్యాధితో బాధపడ్డారు దాని మూలంగా ఆయనను తీవ్రంగా జ్వరం వచ్చింది.

శ్రీరామనవమి సందర్భంలో ఇక్కడి పర్యటిస్తున్న డి. ఎం. ఒ మంత్రిని పరీక్షించి వెంటనే సింగరేణి బొగ్గుగనులవద్ద వున్న ఆసుపత్రికి తీసుకొని వెళ్ళారు. అవసరమైతే శ్రీ చెన్నారెడ్డిని ఈ రాత్రి హైదరాబాద్ తీసుకొని వెడతారు.

డాక్టర్ చెన్నారెడ్డివెంట దేవాదాయ, ధర్మాదాయ శాఖామంత్రిణి శ్రీమతి సదాలక్ష్మి, జిల్లాకలెక్టర్ శ్రీ శ్రీనివాసాచారి, పోలీసు సూపరింటెండెంట్ శ్రీ రాధాకృష్ణన్, జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ప్రభృతులు కూడా సింగరేణిబొగ్గుగనుల ఆసుపత్రికి వెళ్ళారు.

ఈనెల 11 వ తేదీన ఏలూరు, సి. ఆర్. రెడ్డి కాలేజీ హాస్టల్ భవనానికి ప్రారంభోత్సవం చేస్తున్న ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి

"చైనా లేఖలు కేవలం ప్రచారానికి ఉద్దేశించినవే"

ఢిల్లీవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14— సరిహద్దు వివాదంపై ఇండియాకు చైనా పంపిన కొన్ని లేఖలు కేవలం ప్రచారానికి ఉద్దేశించినవి మాత్రమేనని విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నేడు వ్యాఖ్యానించారు.

ఇండియా కఠిన వైఖరిని అవలంబిస్తున్నట్టు బెదరి పులతో కూడిన విధానాన్ని అనుసరిస్తున్నట్టు ఆరోపించడం చైనాకు పరిపాటి అయిందని ఆయన చెప్పారు.

నేటి ఉదయం కొన్ని పత్రికలలో ప్రకటితమైన చైనా లేఖలపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఈ విమర్శ చేశారు.

ఈ లేఖలలో కొన్నింటికి ఈ మధ్యనే సమాధానాలు పంపబడినవని, మిగిలినవి పరిశీలనలో వున్నవని ఆయన అన్నారు.

సరిహద్దులకు సంబంధించిన భోగట్టాను సేకరించిన ఉభయదేశాల అధికార బృందాలు సమర్పించిన నివేదికను చైనా ఇంతవరకు ప్రకటించలేదనిఅభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

చైనావారు అనుసరిస్తున్న "ప్రచారపు పెత్తుగడ"లను బట్టి సరిహద్దు వివాద పరిష్కారాన్నివారు నిజంగా వాంఛించడం లేదని అర్థమౌతున్నదని కూడా ఈ వర్గాలు ప్రకటించాయి.

టాండన్ ఆరోగ్యం

మెరుగైనట్టు ప్రకటన

అలహాబాద్, ఏప్రిల్ 14 — కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఆరోగ్యం గతరాత్రి విషమించింది.

కాని ఆయన పరిస్థితి మెరుగైనట్టు ఆయనకు చికిత్స చేస్తున్న డాక్టర్ ఏ. కె. టాండన్ చెప్పారు.

గడచిన రాత్రి 101 డిగ్రీల వరకు వెళ్ళిన ఆయన టెంపరేచర్ నేడు నార్మల్‌లో వున్నదట.

గన్నవరంలో విమానం సర్వీసు

నేటినుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 14—హైదరాబాద్-విశాఖపట్నం మార్గంలో గన్నవరంలో ఏప్రిల్ 16 వ తేదీ నుంచి వారానికి రెండు సార్లు విమానాలు ఆగగలవు

ఈ సర్వీసును నిర్వహించే ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ ట్రాఫిక్ మేనేజర్ శ్రీ ఇ. సి. పాల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ, వారానికి రెండు సార్లు- సోమ, గురువారం- గన్నవరంలో విమానాలు ఆగుతాయని, హైదరాబాద్‌లో బొంబాయి, ఢిల్లీ వెళ్ళే విమానాలకు కనెక్షన్ వుంటుందని తెలియజేశారు.

హైదరాబాద్‌లో ఉదయం 10-30 నిమిషాలకు బయలుదేరే విమానం 11-45 నిమిషాలకు గన్నవరం వచ్చి, 12-5 నిమిషాలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ విమానం తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి గన్నవరం 3-20 నిమిషాలకు చేరుకుని, సాయంత్రం 4-55 నిమిషాలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

చార్జీలు

హైదరాబాద్‌నుంచి గన్నవరానికి టికెట్టు ఖరీదు 54 రూపాయలు, గన్నవరంనుంచి విశాఖపట్నానికి 58 రూపాయలు. బొంబాయినుంచి గన్నవరానికి 156 రూపాయలు.

రూర్కెలా ఫ్యాక్టరీలో తిరిగి పని ప్రారంభం

రూర్కెలా, ఏప్రిల్ 14—రూర్కెలా ఉక్కు కర్మాగారానికి చెందిన కొలిముల్లో పనిచేసే దాదాపు 125 మంది కార్మికులు నిన్న రాత్రి తిరిగి తమ పనులలో ప్రవేశించారు.

వారు తమ చర్యకు లిఖిత పూర్వకంగా వివరాన్ని ప్రకటించారు.

ఏప్రిల్ 10 వ తేదీన మేనేజిమెంట్‌వారు లాకౌట్‌ను ఉపసంహరించుకొన్నారు.

ముద్రణా పరికరాలు, కాగితం సరఫరా

టోకియో సభలో సమితి విద్యాసంస్థను ఇండియా కోరినట్టు కృపాల్ సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—

విద్యాభివృద్ధికి కాగితం, కాగితపు గుజ్జు, ముద్రణా యంత్రాలు రూపంలో సహాయం చేయాలనే ఇండియా విజ్ఞప్తిని సమితి విద్యా, సాంఘిక, సాంస్కృతిక సంస్థకు నివేదించే ఇతర విషయాలతోపాటు పంపడానికి టోకియోలో జరిగిన ఆసియా విద్యా మంత్రుల సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం ఏప్రిల్ పదకొండవ తేదీతో ముగిసింది.

భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించిన కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కృపాల్‌సింగ్ ఈ విషయాన్ని నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు.

సమితి విద్యా, సాంస్కృతిక సంస్థ, ఆసియా దూరప్రాచ్య రాజ్యాల సంఘం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి.

ఈ సమావేశానికి 18 రాజ్యాలనుంచి ప్రతినిధులు, ఇతర దేశాల, అంతర్జాతీయ సంస్థల పరిశీలకులు హాజరయ్యారు.

కాగితం ఇతర పరికరాలకు ఇండియా చేసిన విజ్ఞప్తి సమితి విద్యా, సాంస్కృతిక సంస్థ పరిశీలించి, అభివృద్ధి చెందిన దేశాల నుంచి ఇండియాకు సహాయం లభించడానికి ప్రయత్నించగలదని శ్రీ కృపాల్‌సింగ్ వివరించారు.

ఆ సమావేశంలో ఇండియా కోరిన వస్తువులలో, ఇతర సహకారంలోను ఈ క్రింది వివరాలున్నాయి.

ప్రతి ఏటా పదిటన్నుల కాగితం వంతున అయిదేళ్ళపాటు, మేలు రకం కాగితం ఉత్పత్తికి 12 టన్నుల వంతున కాగితం గుజ్జు, న్యూస్ ప్రింట్, వివిధ రకాల కాగితాలు ఉత్పత్తికి సాంకేతిక సహకారం 15-20 వరకు ముద్రణాయంత్రాల నిర్మాణం. ఈ ముద్రణాలయాలు జర్మన్ ఫెడరల్ ప్రభుత్వం బహూకరించిన ప్రెస్ శక్తిని కలిగి వుండేవిగా వుండాలి.

సమావేశానికి హాజరైన ప్రతి దేశం రానున్న మూడేళ్ళలో సమితి విద్యా సంస్థ, ఆసియా దూరప్రాచ్య రాజ్యాల సంఘం సహకారంతో దీర్ఘ కావ్య విద్యా ప్రణాళికలను నిర్వహించాలనికూడా నిర్ణయం జరిగినట్టు ఆయన తెలియజేశారు.

ప్రాథమిక, ఉన్నత, వయోజన విద్యకు సంబంధించి ఆ ప్రణాళికలు రూపొందించబడతాయి.

ఆసియాలో ప్రాథమిక విద్యా వ్యాప్తికి సమితి విద్యాసంస్థ కార్యక్రమాన్ని సమీక్షించి, అందుకు ఆర్థిక సహాయాన్ని మరింత ఎక్కువ చేయాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

సమావేశం చేసిన సిఫారసులను అదిరూపొందించిన నివేదికను సమితి విద్యా, సాంఘిక, సాంస్కృతిక సంస్థ కార్యవర్గం త్వరలో పరిశీలించ గలదని శ్రీ కృపాల్ సింగ్ అన్నారు.

సమావేశంలో శ్రీ కృపాల్‌సింగ్ భారత విద్యా ప్రణాళిక ప్రగతిని వివరించారు.

ఇండియా ప్రభుత్వం తన ప్రథమ, ద్వితీయ ప్రణాళికలలోవిద్యకు 17,000లక్షల రూపాయలు కేటాయించగా, తృతీయ ప్రణాళికలో 20,000లక్షలు కేటాయించిందని శ్రీ సింగ్ తెలియ చేశారు.

జపాన్ విద్యారంగంలో సాధించిన "గణనీయ అభివృద్ధి"కి తానెంతో ముగ్ధుణ్ణయ్యానని శ్రీ సింగ్ అన్నారు.

గిడ్డంగులవారోత్సవం

దేశమంతటా నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 15—గిడ్డంగుల వారోత్సవం దేశమంతటా రేపటినుంచి ప్రారంభించబడుతున్నది. ఈ వారోత్సవం దేశంలోని నాలుగు వందల గిడ్డంగి కేంద్రాలలోను, పదునాలుగు రాష్ట్ర గిడ్డంగి కార్ప

వైద్యవృత్తికి ప్రోత్సాహం

బందరులో ఆరోగ్యశాఖా మంత్రికి నివేదిక సమర్పణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 14—హైదరాబాదులోని జి. సి. ఐ. యం. కోర్సు, మద్రాసులోని జి. సి. ఐ. యం కోర్సుకు తేడా వున్నదని, మద్రాసు ప్రభుత్వపు ఇంటిగ్రేటెడ్ మెడికల్ ప్రాక్టీషనర్సు ఆక్టు 1956 ప్రకారం అలోపతి, ఆయుర్వేదము రెండు వైద్యాలు చేయడానికి అవకాశం కలదని, మద్రాసు ప్రభుత్వం జి.సి.ఐ.యం. చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్ సర్జన్లుగా నియమిస్తున్నారని, యం. బి. బి. యస్. డాక్టర్లకు జూనియర్ అసిస్టెంట్ సర్జన్లకు జీతాలలో 60 రూపాయలు మాత్రమే తేడా చూపించారని, అలాగే జి. సి. ఐ. యం. చదివినవారికి కార్మిక భీమా ఆసుపత్రులలోను, రెండవతరగతి హెల్త్ ఆఫీసర్లుగా ఉద్యోగాలిచ్చారని, 1953 లో ఆంధ్ర రాష్ట్రావతరణకు పూర్వం మద్రాసురాష్ట్రం సంయుక్తరాష్ట్రంగా వున్న రోజులలో నూటికి 70 మంది ఆంధ్రప్రాంతం వారే ఆ కళాశాలలో విద్య నభ్యసించేవారని, నివేదికలో పేర్కొన్నారు.

మద్రాసు రాష్ట్రంలో ఈ కోర్సు చదివిన వారికి ఇచ్చిన మంచి అవకాశాలలో జూనియర్ అసిస్టెంట్ సర్జన్లుగా గెజెటెడ్ హోదాతో ఉద్యోగము లిస్తున్నారని, కాని, మన రాష్ట్రంలో ఇది చదివినవారికి ప్రభుత్వపు ఉద్యోగములు లేక పోవుటయే గాక సరైన గుర్తింపులేదని, ఇట్టి పరిస్థితులు ఏ మాత్రం ప్రోత్సాహకరంగా లేవని, అధిక సంఖ్యాకులైన ఆంధ్రులు మన పొరుగు రాష్ట్రమైన మద్రాసు రాష్ట్రంలో ఉద్యోగాల కొరకు వెదక్కొనవలసిన అగత్యము, అవ్యవస్థత ఏర్పడుతున్నదని, మన రాష్ట్రంలో డాక్టర్ల కొరత వున్నదని, చాల ఉద్యోగాలు ఖాళీగా వున్నవని, ఖర్చులలో కొంతభాగం రాష్ట్ర ప్రభుత్వం భరించినప్పటికి సరియైన ఉద్యోగము, హోదా లేకపోవడంవలన చాలమంది మన రాష్ట్రాన్నివదలి ఇతర రాష్ట్రములలో స్థిరత్వం పొందుతున్నారని పేర్కొన్నారు.

మద్రాసు రాష్ట్రంలోని పరిస్థితులు, అవకాశములు జి. సి. ఐ. యం. చదివిన మన రాష్ట్రంలోనివారికి కూడా వర్తింపచేయాలని కోరుతూ డాక్టర్ పింగళి ప్రసాదశర్మ నాయకత్వమున డాక్టర్లు యల్. పి. యన్. పాండురంగారావు, మోదర్ల అనిరుద్ధరావు గార్లు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్ గారిని కిలుసుకొని నివేదిక సమర్పించారు.

మంత్రి మెమొరాండమును అందుకొని తగినంతవరకు న్యాయం కలుగజేస్తానని చెప్పారు.

శ్రీ కె. వెంగళ రెడ్డి, శ్రీ సి. రామయ్య చౌదరి గార్లకు సన్మానం

నర్సరావుపేట, ఏప్రిల్ 14—రాజ్యసభ సభ్యుడు శ్రీ కె. వెంగళరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ సి. రామయ్య చౌదరి గార్లకు ఈ నెల ఏడవ తేదీన సీతారామస్వామి దేవాలయ ఆవరణలో పట్టణ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన సన్మానం జరిగింది. సన్మానసభకు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఐ. రంగనాయకులుగారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు రామారావు, యన్. కోటిరెడ్డి, వి. రంగాచార్యులు గార్లు ఉపన్యసించారు.

తమకు జరిపిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ వెంగళరెడ్డి, శ్రీ రామయ్య చౌదరిగార్లు తగురీతిగా సమాధానం ఇచ్చారు. ప్రజాప్రతినిధులుగా తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

మండల కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముద్దా ఆంజనేయులు, శాసితరులు సన్మానితులను పూలమాలలతో సన్మానించారు. పట్టణ కాంగ్రెసు కమిటీ వీరి గౌరవార్థం విందు జరిపింది.

రాజమండ్రి జర్నలిస్టుల సమావేశం

రాజమండ్రి, ఏప్రిల్ 14 — రాజమండ్రి వర్కింగ్ జర్నలిస్టుల ప్రథమ సమావేశంలో "రాజమండ్రి జర్నలిస్టుల అసోసియేషన్" స్థాపింపబడింది. శ్రీ దేవత రామమోహనరావు అధ్యక్షత వహించారు. ఈ అసోసియేషన్‌కు కార్యవర్గ సభ్యులుగా క్రిందివారు ఎన్నుకోబడినారు.

శ్రీ దోడపాటి రామలింగం (ప్రెసిడెంట్), శ్రీ జి. యస్. బాలాజీదాస్ (వైస్ ప్రెసిడెంట్), శ్రీ గోవరాబన్న (ప్రధాన కార్యదర్శి), శ్రీ బి. ఆర్. ఈశ్వరప్ప (కోశాధికారి).

రాజమండ్రిలోని జర్నలిస్టులందరికీ ప్రాతినిధ్యంవుండే సంస్థగా ఈ సంఘాన్ని రూపొందించాలని తీర్మానించబడింది.

హిందూపురం బాపూజీ కళాసమితి

హిందూపురం ఏప్రిల్ 14—బాపూజీ కళాసమితి ఎన్నికలు సమితి అధ్యక్షుడు శ్రీ అర్కనారాయణ అధ్యక్షతన జరిగి ఈ క్రిందివారిని ఎన్నుకొన్నారు.

ఉపాధ్యక్షుడు: శ్రీ ఆర్. హనుమంతు, కార్యదర్శి: శ్రీ బి. యస్. మహమ్మద్ ఇబ్రహీం, కోశాధికారి: శ్రీ కె. బాలగంగాధర తిలక్.

సమావేశానంతరం నూతన కార్యవర్గానికి సభ్యులు అల్పాహారవిందు చేశారు.

విజయవాడలో ఇంటి పన్నుల హెచ్చింపు

మంత్రి శ్రీ వెంకట్రామయ్యకు రేటు పేయర్ల విజ్ఞాపన

విజయవాడ, ఏప్రిల్ 14 — ఇటీవల రివిజనుపేర వెంకటరిని ఇళ్లపన్నులు వివరీతంగా ఉన్నవనీ ముస్సిపలు వాల్యుఏషను ఆఫీసర్లు ఇదివరకటికంటె 10 రెట్లకు పైగా రివిజనుపేర పన్నులు హెచ్చించి నోటీసులు జారీచేశారనీ, ఈ నోటీసులు అమలుజరుగకుండా స్టే చేయించవలసిందని మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారి వద్దకు విజయవాడ రేట్‌పే యర్ సంఘం ఆధ్వర్యాన ఈ నెల 11 వ శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, వి. సుబ్బారావు (ఉపాధ్యక్షులు), జి. హనుమంతరావు (శ్రేక్రటరీ), శ్రీయుతులు యం వి. శివశర్మ, టి. ఆదినారాయణ, పి. సుబ్రహ్మణ్యం, యం. హరినారాయణ ప్రభృతులు రాయభారంగా వెళ్ళి ఒక మెమొరాండం సమర్పించి పరిస్థితులను వివరించారు.

అద్దెకు ఇవ్వకుండా ఇటీ యజమాని కాపురం ఉన్న ఇండ్లకుకూడా 10 రెట్ల వరకు పన్నులు పెంచారనీ, ఒక దిమాండు నోటీసునుకూడా మంత్రిగారికి చూపించి రివిజను పేర వివరీతంగా పన్నులు పెంచారని వివరించగా కాపురంఉన్న (యజమాని) ఇండ్లకు పన్ను పెంచడం అన్యాయమనీ రివిజను అంటే పన్నులు పెంచడం కాదనీ మంత్రిగారు అంగీకరించి, విచారించ గలమని తాము తెనాలి చైర్మెనుగా ఉన్నప్పుడు స్వయంగా తిరిగి పరిష్కరించామనీ అన్నారు. పట్టణంలో ఆరోగ్యశాఖ సరిగా పని చేయడంలేదని, మంచినీటి యిబ్బంది తీరలేదని, పన్నుల వసూలులో బకాయిపడి లిమిటేషన్లు లక్షల రూపాయలకు పడుతున్న వనీ— ముస్సిపలు దావాలు హెచ్చయినవనీ, ఎక్కువ దావాలలో ముస్సిపాలిటీ ఓడిపోతున్నదని, రాయబారవర్గంవారు వివరించి- త్వరలో ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి ఎన్నికలు సెప్టెంబరులోగా జరుపగలమన్నారు. రాష్ట్ర రేటు పేయర్ల సమావేశం మంచిదని,— అనధికారులకారులను కూడా ముస్సిపల్ చట్ట సవరణ సందర్భంలో తీసుకుంటామనీ - సమాధానం చెప్పి- పరిపాలనకు తోడ్పడవలసిందని కోరారు.

రాష్ట్ర పిలిం ఎగ్జిబిటర్ల పక్షాన మంత్రిగార్కి నివేదిక సమర్పించి - ముస్సిపల్ హద్దులలో ప్రకటనలకు పన్నులులేకుండా చేయమని విజ్ఞప్తి చేశారుకూడా.

స్వామి వివేకానంద శత వార్షికోత్సవం

చిట్టివలస, ఏప్రిల్ 14 — చిట్టివలస జ్యూట్ మిల్స్ స్టాఫ్ రిక్రియేషన్ క్లబ్‌వారు స్వామి వివేకానంద శత వార్షికోత్సవ సందర్భంలో ఈ నెల 8 వ తేదీన వివేకానంద చిత్రపటావిష్కరణ మహోత్సవాన్ని శ్రీ ఉణుదుర్తి సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన జరిపారు. శ్రీ సి. మల్లిఖార్జునరావు స్వామి చిత్ర పటాన్ని ఆవిష్కరించారు.

శ్రీయుతులు, జి. వి. నారాయణ (రిటైర్డ్ ప్రిన్సిపాల్-అగ్రికల్చరల్ కాలేజి బాపట్ల), వి. లోలేటి, ఇపటూరి వియ్యన్నవంతులు, నిష్టల వెంకటరమణమూర్తిగార్లు వివేకానందుని జీవితాశయాలను గురించి ప్రసంగించారు.

అనంతరం క్లబ్ కార్యదర్శి శ్రీ పైడిపల్లి పెద్దిరాజు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

తమిరిశ గ్రామంలో 11 వ తేదీన మంత్రులు శ్రీ వై. శివరామప్రసాద్, శ్రీ అప్పారావుగార్ల గౌరవార్థం జరిగిన విందు సందర్భంలో ఫొటో

విద్యాసంస్థల వార్షికోత్సవాలు

అవనిగడ్డ హయ్యర్ సెకండరీ స్కూలు 35 వ వార్షికోత్సవం ఈ నెల ఏడవ తేదీన జరిగింది. అవనిగడ్డ తాశిల్దార్ శ్రీ యం. డి. సంజీవరావు జండా ఎగురవేశారు. ఆటల పోటీలు నిర్వహింపబడినవి. సాయంత్రం తేనీటివిందు జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యమంత్రి శ్రీ శివరామ ప్రసాద్‌గారు సభను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు నివేదిక సమర్పించారు. శ్రీ సనకా రాఘవయ్య, డాక్టర్ జి. వి. కృష్ణయ్య, శ్రీ కె కుటుంబరావు, శ్రీ వేమూరి నారాయణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

అన్నదేవరపేట పాఠశాల

స్థానిక శ్రీ అల్లూరి సూరన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరవవార్షికోత్సవం ఈ నెల నాలుగవ తేదీన జరిగింది. శ్రీ రాకాన వెంకటరత్నం జండా ఎగురవేశారు. బి. డి. ఓ. శ్రీ యు. యస్. దావాచీ అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ కేశిరాజు నృసింహ అప్పారావుగారు సభను ప్రారంభించారు. శ్రీ తానింకి వెంకటరత్నం వార్షికనివేదిక సమర్పించారు. శ్రీ అల్లూరి సర్వరాయుడు (బిల్డింగ్ కమిటీ ప్రెసిడెంట్) విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు. రాత్రి విద్యార్థులచే వైజ్ఞానిక ప్రదర్శనలు జరుపబడినవి.

పందిళ్ళపల్లి పాఠశాల

పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ మాధ్యమిక పాఠశాల సారస్వత సమాజం ద్వితీయ వార్షికోత్సవం ఈ నెల ఒకటవ తేదీన బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావుగారి అధ్యక్షతన జరిగింది. పాఠశాల స్థాపకులు శ్రీ రొండా రామస్వామి రెడ్డి పతాకావిష్కరణ చేశారు.

శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు, బి.డి.ఓ శ్రీ కోటేశ్వరరావుగార్లు పాఠశాలాభివృద్ధిని గురించి ప్రసంగించారు. పంచాయతి అధ్యక్షులు శ్రీ దోగిపర్తి వీరయ్యగారు బహుమతి ప్రదానం చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి.

పాతపట్నం పాఠశాల

పాతపట్నం జిల్లా పరిషదున్నత పాఠశాల దశమ వార్షికోత్సవం జరిగింది అటల పోటీలు నిర్వహించబడినవి. సాయంకాలం శ్రీ ఎన్. రామారావు అధ్యక్షతన సభ జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. వి. జగన్నాథరావు నివేదిక సమర్పించారు. రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ శ్రీ జి. వి. సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు. బహుమతి ప్రదానం జరిగింది.

దుగ్గిరాల హైస్కూలు

దుగ్గిరాల జిల్లా పరిషత్ హైస్కూల్ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ జంపాల లక్ష్మీనీడుప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు స్వాగతం పలికారు.

శ్రీ డి. రాజారావు (వి. యన్. ఆర్ కాలేజి-తెనాలి)గారు అధ్యక్షత వహించారు. విద్యార్థుల-తల్లిదండ్రుల బాధ్యతలను గురించి శ్రీ కావూరి సుబ్బారావయ్య ప్రసంగించారు. శ్రీ జె. యల్. ప్రసాద్ పోటీలలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానం చేశారు.

నూజివీడు పాఠశాల

నూజివీడు శ్రీ రాజా రంగయ్యప్పారావు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం ఈనెల నాలుగవ తేదీన జరిగింది. విద్యార్థులకు జరిగిన ఆటల పోటీలను తాసిల్దారు ప్రారంభించారు.

రెండవనాడు జరిగిన బహిరంగ సభకు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నరసింహారావుగారు అధ్యక్షత వహించారు.

సభను మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావు ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు నివేదిక సమర్పించారు. వ్యాసరచన, సంగీతం, వక్తృత్వం, ఆటల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు ఇచ్చారు.

మంత్రి శ్రీ అప్పారావుగారికి, పరిషత్ అధ్యక్షులు శ్రీ నరసింహారావుగారికి పాఠశాల తరపున సన్మానం జరిపారు.

గెద్దనాపల్లి పాఠశాల

గెద్దనాపల్లి మాధ్యమిక పాఠశాల తృతీయ వార్షికోత్సవం ఈ నెల రెండవ తేదీన జరిగింది. శ్రీ పంతం రాజారావు గారు పతాకావిష్కరణ జరిపారు. మధ్యాహ్నం జరిగిన సారస్వత సభకు శ్రీ పంతం ప్రసాదరావు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ తాడిగడప వేంకట సత్యనారాయణ నివేదిక సమర్పించారు. శ్రీ బళ్ళ రామచంద్రరాజు కవి ఉపన్యసించారు.

ఆత్రేయపురం పాఠశాల

ఆత్రేయపురంలోని మహాత్మా గాంధీ హయ్యర్ సెకండరీ స్కూలు వ్యాయామ, సారస్వత సంఘ వార్షికోత్సవం ఈ నెల 7 వ తేదీన జరిగింది. శ్రీ మంతా సత్యనారాయణగారు జండా ఎగురవేశారు. సభకు శ్రీ అయ్యగారి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అధ్యక్షులు బహుమతులు వందారు.

మధ్యాహ్నం సభకు శ్రీ కె. సోమసుందరశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ మలిసిటి రామారావు, శ్రీ జి. పుల్లయ్యగార్లు ప్రసంగించారు ప్రారంభంలో ప్రధానోపాధ్యాయులు స్వాగతంపలికి నివేదిక సమర్పించారు.

బట్టువారిపాలెంలో ఒకరి హత్య

నెల్లూరు సమీపంలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఏప్రిల్ 15 — ఇక్కడకు ఏడు మైళ్ళ దూరంలో ఉన్న కాతూరు గ్రామశివారయిన బట్టువారి పాలెంలో మొన్న జరిగిన కొట్లాటలో శ్రీ ధనిరెడ్డి వెంకయ్య మరి 11 మంది శ్రీ నెల్లూరు రమణయ్య అనే వ్యక్తిని హత్య చేశారని తెలియవచ్చింది. ఈ కొట్లాటలో మరి ఏడుగురు గాయపడ్డారు. గాయపడినవారిని, మృతుడు రమణయ్యను ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. హతునికి చెందిన పశువులు నిండితుల పొలాలలోనికి అక్రమంగా ప్రవేశించిన ఫలితంగా ఏర్పడ్డ వివాదం వల్ల ఈ కొట్లాట జరిగినదని తెలుస్తున్నది

గుడివాడమునిసిపాలిటీలో పూర్తిగా పన్నుల వసూలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, ఏప్రిల్ 14—గుడివాడ మునిసిపాలిటీలో నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలుచేసి, గత 17 సంవత్సరాలుగా వస్తూన్న ఆనవాయితీని ఈ సంవత్సరం కూడా నిలబెట్టినందుకు మునిసిపాలిటీ రివిన్యూ సిబ్బంది కృషికి చైర్మన్ శ్రీ కోగంటి రాజబాబయ్య, కమీషనరు శ్రీ యన్. రామమూర్తి కొనియాడారు.

ఈ సందర్భంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ గుడివాడ మునిసిపాలిటీలో నూటికి నూరుపాళ్లు పన్నులు వసూలుకావడం ఇది 18 వ సంవత్సరమని, క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఈ విధంగా వసూళ్ళు జరుగుతున్నవని, ఇందుకు రెవిన్యూ సిబ్బంది కృషి ప్రశంసనీయ మన్నారు. ఈ విధంగా పన్నులు కావడంలో ప్రజాసహకారం ముఖ్యమని, అందుకుగాను మిక్కిలి అభినందనీయులన్నారు. రెవిన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. భాస్కరరావు మాట్లాడుతూ మునిసిపల్ కౌన్సిలర్లు, ప్రజాసహకారంవల్ల ఈ విధంగా వసూలుచేయ కలుగుతున్నామని ఇలాగే ప్రతి ఏడాది చేయగలమనే విశ్వాసం వున్నదని అన్నారు.

కుష్ఠు రోగుల ఉచిత చికిత్సా కేంద్రం

తుని, ఏప్రిల్ 14 — తుని రోటరీ సంస్థ ఆధ్వర్యాన మంగవరం రోడ్డువద్ద శ్రీ ఓడిపోయిన జోగులురావిచే వారి సతీమణి జ్ఞాపకార్థం నిర్మించబడిన భవనంలో నడుపబడుతున్న "కుష్ఠు రోగుల ఉచిత చికిత్సా కేంద్రం" ప్రథమ వార్షికోత్సవం ఈ నెల ఐదవ తేదీన జరిగింది.

అధ్యక్షులు డాక్టరు చల్లా సుబ్బారాయుడుగారు ఈ సంస్థ నడుపబడుతున్న విధానాన్ని గురించి వివరించారు. పలువురు ఈ సంస్థకు విరాళాలు ఇచ్చారు.

కాకినాడ నర్సెస్ క్లబ్‌వారు జరిపిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవంలో శాసన సభ్యుడు శ్రీ దంటు భాస్కరరావు ఉపన్యసిస్తున్న చిత్రం

పల్లెలు : బస్తీలు

గుడివాడ : గుడివాడ మూడవ వార్డులో శరత్ ప్రంట్సు అసోసియేషన్ గ్రంథాలయానికి ఈ నెల 8 వ తేదీన శ్రీ మరీదు కోటేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేశారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ శొంఠి వెంకటపతిగారిచే శరత్ ఫొటో ఆవిష్కరింపబడినది. తేనీటి విందు జరిగింది. ఈ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకొన్నారు: ప్రెసిడెంటు శ్రీ శొంఠి వెంకటపతి, వైస్-ప్రెసిడెంటు శ్రీ బి. యల్. జి. విలింగ్టన్, శెక్రటరీ శ్రీ శొంఠి వెంకట కృష్ణారావు, జాయింటు శెక్రటరీ: శ్రీ దోడి ప్రభాకరరావు, మరి అనుగురు కార్యవర్గ సభ్యులు.

భుండవల్లి : తణుకు తాలూకా భుండవల్లి గ్రామంలో 1961-62 సంవత్సరానికి వసూలు అవవలసిన పన్నులు అన్నీ నూటికి నూరు పాళ్ళు వసూలు అయినట్టు ప్రకటించబడింది.

బందరు : ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా స్థానిక మ్యునిసిపల్ పార్కులో పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది. జిల్లా ఆరోగ్యాధికారి డాక్టరు యం. రామకృష్ణారావు, శ్రీ మాదిరెడ్డి బాలతండ్రిరావు, శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు గార్లు ప్రసంగించారు. శ్రీ యన్. ఎ షరీఫుద్దీన్ (మ్యునిసిపల్ హెల్త్ ఆఫీసరు) వందనసమర్పణ చేశారు.

నిజాంపట్నం : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిజాంపట్నంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల ఏడవతేదీన జరుపబడింది. ఉదయం వ్యాయామోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఊరేగింపు జరిగింది. అనంతరం సభ జరిగింది. సభకు ప్రాథమికారోగ్య వైద్యాధికారి శ్రీ సి. ఆనందరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ యల్లాప్రగడ లక్ష్మీనారాయణ జండా ఎగురవేశారు. ప్రపంచ ఆరోగ్య దిన ప్రాముఖ్యాన్ని గురించి పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

హనుమాన్ జంక్షన్ : బి. డి. ఓ శ్రీ యన్. అనంతయ్యగారు బదిలీ అయిన సందర్భంలో ఈ నెల 11 వ తేదీన తేలప్రోలు ప్రాథమికోపాధ్యాయ బృందంవారు సన్మానం జరిపారు. ఈ సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ ఎ. వి. కె. రామబ్రహ్మంగారు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ యన్. సీతారామాచారి, ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు, బి. డి. ఓ శ్రీ పి. బాలకృష్ణగార్లు కూడా పాల్గొన్నారు. ఉంగుటూరులో కూడా శ్రీ అనంతయ్యగారి గౌరవార్థ సభ జరిగింది.

గుంటూరు : గుంటూరు జిల్లా తిమ్మసముద్రం పంచాయతీకి వసూలుకావలసిన యావత్తు పన్నులు పూర్తిగా వసూలు అయినట్టు ప్రకటించబడింది.

అమ్మకంపన్ను సవరణ చట్టం పరిశీలనకు కమిటీ

ముఖ్యమంత్రికి గ్రెయిన్ మర్చంట్సు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 15— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు విజయవాడ వచ్చిన సందర్భంలో విజయవాడ గ్రెయిన్ మర్చంట్సు అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ గజవల్లి కోటయ్య సెక్రటరీ శ్రీ భాస్కరుని నరసింహారావు, శ్రీ అకుల నాగేశ్వరరావుగార్లు ప్రభుత్వ అతిథి గృహంలో కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు.

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన నెంబరు 26 అమ్మకం పన్ను సవరణ చట్టం వల్ల వర్తకలోకం పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. సాధక బాధకాలను నివరిస్తూ మెమొరాండం అందజేశారు.

ప్రస్తుతం ఈ సవరణ చట్టం తాలా దాఖరంగాను, వ్యాపారాభివృద్ధికి నిరోధకంగాను వున్నందున, వ్యాపారస్థులలోకూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి, పరిస్థితులు విచారించేవరకు సవరణచట్టం అమలుపరచకుండా "స్టే" ఇప్పించాలని ముఖ్యమంత్రిని కోరారు.

వర్తకసంఘంవారి విజ్ఞప్తిని సావధానంగా విని తగు సహాయం చేస్తానని శ్రీ సంజీవరెడ్డి సమాధానం ఇచ్చారు.

బందరులో బాలనాట్య తారలకు సన్మానం

బందరు, ఏప్రిల్ 14—ఇటీవల గుడివాడలో జరిగిన ఆంధ్ర నాటక కళా పరిషత్తు పోటీలలో "పుత్తడిబొమ్మ పూర్ణమ్మ" అనే గేయనృత్య నాటికను ప్రదర్శించి, ఉత్తమ ప్రదర్శనకు ప్రథమ బహుమతి పొందిన బందరు అంబికానిస్తర్సు (గౌతమి శిష్యురాండ్రు) కుమారి సావిత్రి, కుమారి సుప్రియలకు ఈ నెల 8 వ తేదీన బందరు మహిళా సేవామండలి ఆధ్వర్యాన కృష్ణకిశోర్ టాకీసులో సన్మానం జరిపారు. ఈ సభకు కృష్ణాజిల్లా కలెక్టరు సతీమణి శ్రీమతి షరీన్ కరీమ్ అధ్యక్షత వహించారు. మహిళా సేవామండలివారు, శ్రీ కోట రామబ్రహ్మంగార్లు తరపున సన్మానాత్సు పత్రాలు సమర్పించబడినవి. శ్రీయుతులు గురజాడ రాఘవశర్మ, అవుదుల్లి హనుమంతరావుగార్లు బాల నాట్యతారల నాట్య ప్రతిభను ప్రశంసిస్తూ ప్రసంగించారు. శ్రీమతి కరీం బహుమతి ప్రదానంచేశారు. శ్రీ గౌతమికి, ఆర్కెస్ట్రా సభ్యులకు నూతన వస్త్రములు బహూకరింపబడినవి

అనంతరం మహిళా సేవామండలి సహాయార్థం ఏర్పాటుచేయబడిన మచిలీపట్నం థియేటర్ సెంటరువారు "పునర్జన్మ" అను నాటకాన్ని ప్రదర్శించారు.

బెస్తవారికి పునరావాస సౌకర్యం

మత్స్యశాఖ డైరెక్టర్‌లో శ్రీ లచ్చన్న సంప్రదింపులు

హైదరాబాద్, ఏప్రిల్ 15—సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలలో అగ్ని దాడికి బయిన బెస్తవారికి పునరావాసం కల్పించు విషయంలో శ్రీ గౌతు లచ్చన్న మత్స్యశాఖ డైరెక్టరును కలుసుకొని చర్చలు జరిపారు.

విశాఖపట్టణంలోని మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి నివేదిక అందిన తరువాత వారికి నైలాన్ వలలు సరఫరా చేయడానికి అవసరమైన చోట బుణాలు ఇవ్వడానికి తగు చర్యలు తీసుకోగలనని డైరెక్టర్ వాగ్దానం చేశారు. శ్రీ లచ్చన్న రెవిన్యూడోర్డు సభ్యుడు శ్రీ ఎం. టి రాజును కూడా కలుసుకొన్నారు.

శ్రీ యస్. అనంతయ్యకు వీడ్కోలు విందు

హనుమాన్ జంక్షన్, ఏప్రిల్ 14—వీరవల్లి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ యస్. అనంతయ్య కైకలూరు తాహసీల్‌దారుగా బదిలీ అయిన సందర్భంలో వారి గౌరవార్థం వీడ్కోలు, వీరి స్థానంలో నియమితులైన శ్రీ పి. బాలకృష్ణగారికి స్వాగతం ఇవ్వబడింది.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వీరవల్లి కమ్యూనిటీ హాల్‌లో వారి గౌరవార్థం సభ జరిగింది. సభకు శాసన మండలి సభ్యురాలు, శ్రీమతి మానికొండ సూర్యావతి అధ్యక్షత వహించారు. సభలో శ్రీ ఎ. వి. కె. రామబ్రహ్మం మాట్లాడుతూ, శ్రీ యస్. అనంతయ్య సమితి అభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసిస్తూ మాట్లాడారు. పెక్కు మంది సమితి సభ్యులు కూడా మాట్లాడారు. శ్రీ అనంతయ్య, శ్రీ పి. బాలకృష్ణగార్లు తగు రీతిని సమాధానం ఇచ్చారు. సమావేశానంతరం తేనీటి విందు జరిగింది. ఈ సభలో పెక్కుమంది సమితి సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

బందరులో బాలల ఉద్యానవనం

బందరు ఏప్రిల్ 14—కృష్ణా జిల్లా బందరు సంక్షేమ సంఘం బందరు కిల్లెదారు బంగారాలో కలెక్టరు సతీమణి శ్రీమతి షరీన్ కరీం అధ్యక్షతను సమావేశమై బందరులో బాలలకు ప్రత్యేకంగా ఉద్యానవనం నిర్మించడానికి తీర్మానిస్తూ స్థల పరిశీలనకు కార్యదర్శిని కోరారు.

విజయవాడలో ఈ సంఘం దివిజనల్ బ్రాంచిని ఏర్పాటు చేయడానికి తీర్మానించారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేసేందుకు శ్రీమతి విచ్చేశ్వరరావుగారికి అధికారమిస్తూ తీర్మానించారు.

రాజమండ్రి గౌతమి గ్రంథాలయం

పునరుద్ధరణకై పరాళాలు కోరుతూ విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 15—రాజమహేంద్రవరంలోని గౌతమి గ్రంథాలయం, 1898 సంవత్సరంలో స్థాపించబడింది. అనాటినుంచి గ్రంథాలయం దినదినాభివృద్ధి జెందుతూ వచ్చింది. ఈ గ్రంథాలయం మన రాష్ట్రంలోని పెద్దవి లన్నింటికంటె పెద్దదిని. ఒక పరిశోధన కేంద్రంగా వివిధ యూనివర్శిటీలవారి చేత ఆమోదించబడిందని తెలుస్తున్నది

ఈ గ్రంథాలయంలో తెలుగు, ఇంగ్లీషు సంస్కృతం, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడం మొదలయిన భాషలలో సుమారు ఆరువేల గ్రంథాలున్నాయి

వ్రాత ప్రతిగ్రంథాలు 500 ప్రత్యేకంగా గలవు. ఈ గ్రంథాలయానికి చెందిన "దాబాయమ్మ స్మారక మందిరం" ప్రసిద్ధ సాంస్కృతి కేంద్రంగా పనిచేస్తున్నదని తెలియవచ్చింది.

గ్రంథాలయ భవనము బాబాయమ్మ స్మారక మందిరము రెండు కొంత శిథిలావస్థలో నున్నవని గ్రంథాలయాధికారులు తెలియజేస్తున్నారు.

ఈ రెండింటి పునర్నిర్మాణానికి సుమారు లక్ష రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది.

రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో 40 శాతాన్ని భరించడానికి అంగీకరించింది.

అందుచేత ఈ గ్రంథాలయ పునరుద్ధరణకు ఆంధ్ర ప్రజలు ఇతోధిక విరాళాల పంపించవలసిందిగా కోరుతూ, గ్రంథాలయాధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆంధ్రకళా పరిషత్ ఉగాది సారస్వతసభ

కాకినాడ, ఏప్రిల్ 14—ఆంధ్రకళా పరిషత్తు ఆభ్యుదయ ఉగాది సారస్వతోత్సవం స్థానిక దివ్యజ్ఞాన సమాజభవనంలో శ్రీ కొల్లూరి శ్రీరామమూర్తి ఘనాపాఠీగారి వేదపఠనంతో ప్రారంభమైంది. ఉదయం జరిగిన సభకు శ్రీ తోట్లపల్లి కృష్ణబ్రహ్మశాస్త్రిగారు అధ్యక్షత వహించార

మైనర్ ఇరిగేషన్ పథకాల అమలు

ప్రభుత్వం మరింత శ్రద్ధ తీసుకొంటుందని రావూరు పర్యటనలో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, ఏప్రిల్ 15—

చిన్న తరగతి నీటిపారుదల పథకాల అమలు విషయంలోను, గ్రామాల విద్యుద్దీకరణ విషయంలోను ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొంటుందని రాష్ట్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మొన్న హామీ యిచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, నెల్లూరుజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి, శాసన సభ్యుడు శ్రీ పి. సిద్ధయ్యనాయుడు, గార్లు వెంటరాగా మొన్న రావూరు తాలూకాలోని వుయ్యాలపల్లి, కుల్లూరు, కలువాయి తదితర గ్రామాలను సందర్శించారు. పలు చోట్ల పలువురు తమ కష్టనిష్ఠురాలను తెలియజేస్తూ మంత్రికి వినతి పత్రాలను సమర్పించారు.

పెంచల కోననుంచి సోమశిల వరకు రోడ్డును వేయాలని పంట కాల్వలను, తూములను, చెరువులను మరమ్మతుచేయించాలని ఆ వినతిపత్రాలలో రైతులు విజ్ఞప్తి చేశారు.

గాచెర్లలో జరిగిన సభలో మంత్రి ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతి నిమిత్తం ప్రభుత్వం రూపొందించిన అభివృద్ధి పథకాలక్రింద పంచాయతి సంస్థలు రోడ్లను వేయడంవంటి కార్యక్రమాలను నిర్వహించాలని విజ్ఞప్తిచేశారు.

పునబర్తి గ్రామంలో ఏర్పాటయిన సభలో శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ సామాన్య మానవుని ఆదాయాన్ని పెంచడంకోసం ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గంధవోలు, గోనుపల్లి గ్రామాల మధ్య ఈ సంవత్సరాంతానికి విద్యుదీకరణ పూర్తి కాగలదని ఆయన అన్నారు

చిన్న నీటి పారుదల కార్యక్రమాల అమలు విషయంలో తాను శ్రద్ధ తీసుకొనగలనని ఆయన హామీ ఇచ్చారు.

ఈ సభకు శ్రీ చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సిద్ధయ్యనాయుడు, కాకాని రమణారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

ఇక్కడకు 44 మైళ్ళ దూరంలో ఉన్న గోనుపల్లి గ్రామంలో 94 మేనాది కుటుంబాల తరపున ఒక రాయబారవర్గం మంత్రిని కిలనుకొని తాము "ఇంచేటి గడ్డ"లను తేనెను ఆహారంగా తీసుకొని బ్రతుకుతున్నామని, సాగుదాయకమైన బంజరు భూములను తమకు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

గాజులకుంట చెరువును కూడా బాగు చేయించాలని వారు తెలియజేశారు. మంత్రి జనరల్ ఆసుపత్రి నుంచి గొప్ప ఊరేగింపు బయలుదేరి, పురవీధులన్నీ తిరిగి పది గంటలకు తిరిగి ఆసుపత్రి వద్దకు చేరుకొన్నది

ఈ ఊరేగింపులో మునిసిపల్ ఉద్యోగులు, ప్రజారోగ్యశాఖోద్యోగులు, వైద్య సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు. ప్రజారోగ్య కార్యక్రమాలను తెలియజేసే నినాదాలుగల అట్టలతోను, చక్కగా అలంకరించబడిన వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన కార్లతోను ఊరేగింపు కనుల పండువుగా వున్నది.

సాయంత్రం సివిల్ ఆసుపత్రిలో బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. సభకు జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ నూర్-ఉల్ హస్సన్ జాఫ్రీ అధ్యక్షత వహించారు.

సమావేశంలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ అహమ్మద్ హుస్సేన్ "అంధత్వ నిర్మూలన"పై ప్రసంగించారు. అనంతరం మహమ్మద్ హుస్సేన్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

మన్నవగ్రామంలో చోరీ: ఇదరునవ్యక్తుల అరెస్టు

పొన్నూరు, ఏప్రిల్ 14— సుమారు ఐదు మాసాలక్రితం మన్నవగ్రామంలో జరిగిన రెండు దొంగతనాలకు సంబంధించిన ఆస్థిని, నారాకోడూరు గ్రామంలో మోకా సుబ్బయ్య, తుపాకుల మెకపేళ్ళవల్లు అను వ్యక్తులను పట్టుకొని పొన్నూరు జుడిషియల్ సెకండ్ క్లాసు మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరిచారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

ఘంటా హనుమయ్య చౌదరి కమ్మవిద్యార్థి వసతిగృహం

తెనాలిలో మంత్రి శ్రీ ఆలపాటిచే శంకుస్థాపన

తెనాలి, ఏప్రిల్ 15—మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు రైలుపేటకు సమీపంలో ఉన్న కీ. శే. శ్రీ ఘంటా హనుమయ్యగారి 1 యకరం స్వంత మాగాణి భూమిలో ఘంటా హనుమయ్యచౌదరి కమ్మ విద్యార్థి వసతి గృహనిర్మాణానికి ధర్మశాల నిర్మాణానికి ఏప్రిల్ 13 వ తేదీన శంకుస్థాపన చేశారు.

మేనేజింగు ట్రస్టి శ్రీ గడ్డిపాటి అంజయ్య మంత్రికి పుష్ప మాలలు సమర్పించి ఘనమైన స్వాగత మొసంగారు.

52,000 రూపాయలతో నిర్మింపనున్న విద్యార్థి వసతి గృహ నిర్మాణానికి 65,000 రూపాయలతో నిర్మింపనున్న ధర్మశాల భవన నిర్మాణానికి మంత్రి శ్రీ వెంకట్రామయ్యగారు వేదోక్త విధానంతో స్వయంగా పూజ గావించి శంఖుస్థాపనలు జరిపారు.

శ్రీ గడ్డిపాటి అంజయ్యగారు మంత్రికి నూతన వస్త్రాలొసంగి సత్కరించారు. ఈ మహోత్సవానికి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ తవ్వా శ్రీరాములు, కమిషనర్ శ్రీ నారాయణస్వామి, పట్టణ ప్రముఖులు వచ్చారు.

కరీంనగర్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

కరీంనగర్, ఏప్రిల్ 15 — ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంలో పట్టణంలోను, పరిసర గ్రామాలలోను, ఆరోగ్య కార్యక్రమాల ప్రచారం చక్కగా నిర్వహించబడింది.

గత ఏడవ తేదీ ఉదయం ఏడు గంటలకు బయలుదేరి, పురవీధులన్నీ తిరిగి పది గంటలకు తిరిగి ఆసుపత్రి వద్దకు చేరుకొన్నది

ఈ ఊరేగింపులో మునిసిపల్ ఉద్యోగులు, ప్రజారోగ్యశాఖోద్యోగులు, వైద్య సిబ్బంది, నర్సులు పాల్గొన్నారు. ప్రజారోగ్య కార్యక్రమాలను తెలియజేసే నినాదాలుగల అట్టలతోను, చక్కగా అలంకరించబడిన వివిధ ప్రభుత్వశాఖలకు చెందిన కార్లతోను ఊరేగింపు కనుల పండువుగా వున్నది.

సాయంత్రం సివిల్ ఆసుపత్రిలో బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. సభకు జిల్లా కలెక్టర్ శ్రీ సయ్యద్ నూర్-ఉల్ హస్సన్ జాఫ్రీ అధ్యక్షత వహించారు.

సమావేశంలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ అహమ్మద్ హుస్సేన్ "అంధత్వ నిర్మూలన"పై ప్రసంగించారు. అనంతరం మహమ్మద్ హుస్సేన్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

దొంగతనం నేరానికి తొమ్మిది నెలల శిక్ష

రాజమండ్రి, ఏప్రిల్ 14—రాజమండ్రి టవున్ జుడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేటు శ్రీ పి. యస్. నాయుడు కె. శంకరనాయర్ అను అతనికి దొంగతనం చేసిన నేరానికి ఈ నెల 9 వ తేదీన తొమ్మిదినెలలు కఠిన శిక్ష విధించారు. కె. శంకరనాయర్ మార్చి 3 వ తేదీరాత్రి రాజమండ్రిలో శ్రీ తవ్వల వీరభద్రరావు ఇంటిలో కిన్నంచేసి 5,283 రూపాయలు విలువగల బంగారు, వెండి నగలు దొంగిలించగా రాజమండ్రి పోలీసు ఇనస్పెక్టరు శ్రీ పి. యస్. ఆర్. శర్మ 3 వ టౌను పోలీసు సబ్ ఇనస్పెక్టరు శ్రీ పాత్రుడు సహాయంతో కేసు దర్యాప్తు చేసి, శంకరనాయర్‌ను ఏప్రిల్ 8 వ తేదీని అరెసుచేసి అతనినుంచి రు 4,123 విలువగల వెండి బంగారు నగలను స్వాధీనం చేసుకొన్నారు.

హిందూపురం టెన్నిస్ క్లబ్ ప్రారంభోత్సవం

హిందూపురం ఏప్రిల్ 14 — ఈ నెల ఎనిమిదవ తేదీన యూత్ రిక్రియేషన్ క్లబ్ సమీపాన టెన్నిస్ కోర్టుకు ఆర్యవైశ్య సంఘాధ్యక్షుడు శ్రీ యం. వి భద్రయ్య శ్రేష్ఠి ప్రారంభోత్సవం చేశారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ కట్టా లక్ష్మీనారాయణ శ్రేష్ఠి, పట్టణ సహకార బ్యాంకు అధ్యక్షుడు శ్రీ టి జయకీర్తి ప్రభృతులు క్రీడల ప్రాధాన్యతను గురించి ప్రసంగించారు. ఆహూతులకు అల్పాహారవిందు చేశారు.



హైదరాబాద్‌లో వెనుకబడినజాతుల శాసనసభ్యులకు, మంత్రులకు రాష్ట్రసంఘం జరిపిన సన్మానానికి లఘుపరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య సమాధాన మిస్తున్నప్పటిచిత్రం

దేశోద్ధారకుని వర్ధంతి

శ్రీ సుబ్బారెడ్డి అధ్యక్షతన హైదరాబాదులో నేడేసభ

హైదరాబాద్, ఏప్రిల్ 15—దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారి వర్ధంతి హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వతపరిషత్తు ఆవరణలో రేపు జరుగుతుంది.

శాసనసభ స్పీకర్ శ్రీ టి. వి. సుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారు.

మంత్రులు శ్రీయుతులు కె. బ్రహ్మానంద రెడ్డి, ఎం. వళ్ళంరాజు, ఎన్. రామచంద్రారెడ్డి, శాసనమండలి అధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావు ఈ సందర్భంలో ప్రసంగిస్తారు.

గుంటూరు జిల్లా ప్రత్తి పంటదారుల సంఘం

తెనాలి, ఏప్రిల్ 14—గుంటూరుజిల్లా తెనాలి తాలూకా కూచిపూడిలో ఈ నెల పదవ తేదీన గుంటూరు జిల్లా ప్రత్తిపంటదారుల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి నెల్లూరుజిల్లా వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎమ్. ఎ. ఖాన్ అధ్యక్షత వహిస్తూ దేశంలో ఏర్పడుతున్న ప్రత్తి కొఱతను తీర్చడానికై ప్రత్తి పంటను బాగా అభివృద్ధి చేయాలని చెప్పారు.

ప్రత్తి పంటను గురించి విపులంగా వివరించి వ్యవసాయ శాఖ అన్ని విషయాలలోను రైతులకు సహకరిస్తుందని శ్రీ ఖాన్ చెప్పారు. తరువాత గుంటూరు జిల్లాలో వెయ్యి ఎకరాలలో వత్తిని సాగుచేస్తున్నందుకు రైతులను శ్రీ ఖాన్ అభినందించారు.

తరువాత శ్రీ కె. భాస్కరరావు, కె. అప్పయ్యశాస్త్రి ప్రత్తి వ్యవసాయంలో తమకుగల అనుభవాలగురించి మాట్లాడారు.

అనంతరం ఈ క్రింది కార్యవర్గ సభ్యులతో "గుంటూరు జిల్లా ప్రత్తి పంట దార్ల సంఘం" ఏర్పాటైంది.

శ్రీయుతులు గాదిరాజు రాధాకృష్ణమూర్తి అధ్యక్షుడుగా, జాస్తి జనవ పున్నయ్య ఉపాధ్యక్షుడుగా, యెలవర్తి వెంకటనరసయ్య కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ఐదుగురు సభ్యులు గల కార్య నిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేయడానికి, కార్యవర్గంలో సంప్రతించి సంఘానికి అవసరమైన నియమ నిబంధనావళిని ఏర్పరచడానికి అధ్యక్షునకు అధికారాల నిస్తూ సమావేశం ఒక తీర్మానం చేసింది.

కల్వపూడిలో శ్రమదానంతో పాఠశాల నిర్మాణం

గుడివాడ, ఏప్రిల్ 14— మోటూరు పంచాయతీలోని కల్వపూడిలో ప్రభుత్వం గ్రాంటు, ప్రజల ధన, వస్తు, శ్రమదానములతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనానికి సమితి అధ్యక్షులు శ్రీ ఘంటా కృష్ణమూర్తి ప్రారంభోత్సవం చేస్తూ ప్రతి పంచాయతీ గ్రామాలలో ఇటువంటి ప్రజా సహకారం చాల అవసరమని, ప్రజా సహకారం లేకపోతే, ప్రభుత్వం తనకు తానుగా ఏపని చేయలేదని అన్నారు.

పంచాయతీ అధ్యక్షులు శ్రీ డి. రామకృష్ణయ్య బాల, బాలికలకు, గ్రామస్థులకు పండు పంచి పెట్టారు. వచ్చిన అతిథులకు తేనేటి విందు చేశారు.

ఏలూరులో ఈ నెల 7, 8 తేదీలలో జరిగిన "కళాజీవి" ఏకపాత్రాభినయంలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ వై. రామమోహనరావు

నటరాజ రామకృష్ణ నాట్య బృందం

వచ్చే అక్టోబరులో విదేశ పర్యటన సంభవం

రాజమండ్రి ఏప్రిల్ 15—శ్రీ నటరాజ రామకృష్ణ మొన్న నిక్కడ ప్రసంగిస్తూ, ఆంధ్ర సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించే నిమిత్తం వచ్చే అక్టోబరులో విదేశ పర్యటన జరుపడానికి నిశ్చయించామని తెలియజేశారు.

శ్రీ నటరాజ రామకృష్ణ హైదరాబాద్‌లో నృత్య నికేతన్ సంస్థాపకులు.

శ్రీ రామకృష్ణ స్థానిక ట్రైన్ క్లబ్ సమావేశంలో మొన్న 12 వ తేదీన ప్రసంగిస్తూ, ఆయన నాయకత్వం వహించే బృందంలో ఆంధ్ర, తమిళ, కేరళ, మైసూరు, మహారాష్ట్రులకు చెందిన సుమారు 28 మంది కళాకారు లుండగలరని, తాము కూచిపూడి భరతనాట్యం, జానపద నృత్యం, యక్షగాన నృత్యాలు ప్రదర్శించగలమని చెల్లడించారు. ఈ బృందం ఫ్రాన్స్, తదితర యూరోపియన్ దేశాలు, అమెరికా, రష్యా, జపాన్ దేశాలలో పర్యటించగలదని ఆయన తెలియజేశారు.

బందరులో మంత్రి శ్రీ శివరామ ప్రసాద్‌కు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 14— ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ పాలక వర్గం, సిబ్బంది సంయుక్తంగా కంపెనీ ఆవరణలో రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ శివరామ ప్రసాద్‌గారికి సన్మానం జరిపారు. ఈ సభకు పాలక వర్గ సభ్యులు శ్రీ యస్. టి. జి. పరదాచార్యులు అధ్యక్షత వహిస్తూ ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీ దిగజారిపోయే స్థితిలో వుండడం చూసి శ్రీ రాజాగారు ఆర్థిక బలాన్ని చేకూర్చి దేశవ్యాప్తంగా దీని కీర్తిని ప్రజ్వలింపజేసి అనేక వందలమంది కార్మికులకు, సిబ్బందికి ఉపాధి కల్పించారని తమ అధ్యక్షోపన్యాసంలో పేర్కొన్నారు.

శ్రీ శివరామ ప్రసాద్‌గారికి శ్రీ గురజాడ రాఘవశర్మ, పాలకవర్గం తరపున శ్రీ ఆర్. డి. ఎల్. నరసింహమూర్తి, సిబ్బంది సంఘం తరపున శ్రీ చింతా ఏడుకొండలు, ఇన్‌స్ట్రుమెంట్స్ మ్యానుఫ్యాక్చరింగుసిబ్బంది సంఘం తరపున శ్రీ కె. వి. ఆర్. శర్మగార్లు స్వాగత పత్రాలను సమర్పించారు.

కంపెనీ తరపున శ్రీ శివరామ ప్రసాద్‌గారికి రజత దూరదర్శిని యంత్రాన్ని బహూకరించారు.

సన్మానితులు శ్రీ శివరామ ప్రసాద్ తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ, ఈ సంస్థల పట్ల ఎప్పుడూ శ్రద్ధ చూపుతానని, సిబ్బందికోర్కెలు తీర్చేందుకు ప్రయత్నిస్తానని, ఇతర దేశాలపై మనకు కావలసిన వస్తువుల కోసం ఆధార పడకి ఇక్కడే ఆ వస్తువులు ఉత్పత్తి చేసుకుంటున్నందుకు ఈ కంపెనీని అభినందిస్తున్నానన్నారు.

కంపెనీ జనరల్ మేనేజరు శ్రీ వై. యస్. నారాయణ వందన సమర్పణ చేశారు. తేనీటివిందు జరిగింది. అందికా సిస్టర్సు భరతనాట్య ప్రదర్శనలు జరిగినవి.

రాజమండ్రిలో కాంగ్రెసు శాసన సభ్యులకు సన్మానం

రాజమండ్రి, ఏప్రిల్ 15—స్థానికమునిసిపల్ ప్రాథమికోపాధ్యాయుల సంఘం, కొత్తగాఎన్నికైన కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీయుతులు పి. వీరభద్రరావు (రాజమండ్రి) కె. వీరన్న (కోరుకొండ) వడ్డి ముత్యాలరావు (జగ్గంపేట) ప్రభృతులకు ఈ నెల పదకొండవ తేదీన సన్మానసభ జరిపింది.

ఈ సభకు శ్రీ ఎస్. పోతరాజు అధ్యక్షత వహించారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ పోతరాజు ప్రసంగిస్తూ, గడచిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థుల ఘన విజయానికై, ప్రాథమికోపాధ్యాయులు తోడ్పడినందుకు వారిని అభినందించారు. ఆ విధంగానే జరుగనున్న మునిసిపల్ ఎన్నికలలో కూడ కాంగ్రెసు పార్టీకే అఖండ విజయం చేకూర్చాలని కోరారు.

శ్రీ కోటమర్తి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

పశుగణాభివృద్ధికి ఇతోధిక కృషి

తెనాలిలో పశుప్రదర్శన ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీ ఆలపాటి హెచ్చరిక

తెనాలి, ఏప్రిల్ 15—తెనాలిలో పినపాడు గేటు ప్రక్కన శ్రీరామనవమి సందర్భంలో ఏప్రిల్ 13 వ తేదీ ఉదయం 9 గంటలకు మునిసిపల్ పరిపాలన శాఖామాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు శ్రీ వెంకటేశ్వర పశుప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ వెంకట్రామయ్యగారు ప్రదర్శనశాల పద్దకు రాగానే వారి గౌరవార్థం బొట్లు కాల్చారు.

ముఖద్వారంవద్ద ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మొవ్వా ఉమామహేశ్వరరావు పుష్పమాలలు సమర్పించి ఘనమైన స్వాగత మొసంగారు.

ప్రథమంలో శాసనసభ్యులు శ్రీ లంకిరెడ్డి లక్ష్మీరెడ్డి ప్రదర్శనశాలలో జాతీయ పతాకా ప్రతిష్ఠాపన చేశారు.

మంత్రి శ్రీ వెంకట్రామయ్యగారు 10 మూటలు యిసుకబస్తాలు ఎత్తిన బండి పైకెక్కి, ఎద్దులను అదలించి, బండిలాగించగా రైతుకుటుంబంలో పుట్టిన శ్రీ ఆలపాటికి ఎద్దులను అదలించుటలోగల నేర్పరితనం బాగుగా తెలుసునని ప్రేక్షకులు హర్షధ్వనులు గావించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ దేవభక్తుని మృత్యుంజయుడు అధ్యక్షత వహించారు.

శ్రీ వెంకట్రామయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు.

ప్రతి సంవత్సరం వార్షికంగా రైతులోకానికి సాంప్రదాయ సిద్ధమైన పశుప్రదర్శనం శ్రీరామ నవమికి జరుపుకుంటూ ఆహ్వాన సంఘం వారు నన్ను కేవలం కాంగ్రెస్ కార్యకర్తనని రైతు సంబంధమున జన్మించితినని ఈ ప్రదర్శనాన్ని ప్రారంభించవలసినదిగా ఆహ్వానించారని అనుకుంటాను

రైతు జీవితంలో ప్రధానమైనది పశు సంరక్షణ, పశువులను రైతులు తమ బిడ్డలకంటె హెచ్చుగా ప్రేమించుచూ ఆదరాభిమానాలు చూపుతుంటారు. గుంటూరు జిల్లాలలో ఒంగోలు జాతి పశువులకు ప్రాముఖ్యమున్నది. అమెరికా మొదలగు పెద్దదేశాలలోకూడ ఈ ఒంగోలు జాతి పశువులకు పేరు ప్రఖ్యాతులున్నవి. కాని మన రైతులు పశువుల అభివృద్ధి విషయంలో క్రమమైన మార్గంలో నడవడం లేదనుకుంటాను.

"అందుకు విచారపడవలసి ఉన్నది. సరియైన పశుసంపదాభివృద్ధి క్షీణించింది. పూర్వం వివాహ సంబంధాలు కుదుర్చుకునే సందర్భంలో భూమిసిబట్టి గాక పశు సమృద్ధిని బట్టి వివాహాలు రైతులలో జరుగుచుండేవట.

"పశు సంపదాభివృద్ధితో పాటు వ్యవసాయాభివృద్ధి కూడ రైతుకు ముఖ్యధర్మం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికై రైతుకు హెచ్చుగా సహాయ పడాలని ఆలోచిస్తున్నది. మంచి ఆబోతులను కొని పశుగణాభివృద్ధి చేయాలని, మంచి విత్తనాలు సప్లయిచేసి మంచి పంటలు పండించునట్లు చూడాలని మన ప్రభుత్వం నిశ్చయించింది.

"జాతిగల పశువులను అభివృద్ధిలోకి తీసుకురావాలి, హెచ్చుపాలు పితికే గోసంతతి అభివృద్ధి పరచుకోవాలి. పూర్వం మన దేశంలో సంతలు పెట్టడం, ఆ సంతలలో మంచి పశువులను కొనడం ఆచారంగా వుండేది. పశువులచేత బండలు లాగించి జలప్రదర్శనం గావించుటకంటె మంచి అందములలోను పాలు పితకడంలోను మేలైన జాతి పశువులను ప్రదర్శనశాలలోకి రప్పించి, వాటిని ప్రదర్శించి, రైతులోకానికి సేవ చేయడం ధర్మం, అట్టి ప్రదర్శనాలు మన ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి."

శ్రీ మృత్యుంజయుడుగారు వందన సమర్పణ గావించారు.

పట్టణ ప్రాంతాలలోని భూములలో నూటికి అయిదువంతులు, గ్రామీణ ప్రాంతాలలోని భూములలో నూటికి పదివంతులు, గృహాలను నిర్మించుకోవడానికై హరిజన కుటుంబాలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని కేరళ హరిజన సంక్షేమ మంత్రి ఈనెల 11 వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

సర్వేపల్లి నుంచి అసెంబ్లీకి ఎన్నిక

చెల్లనేరదని కాంగ్రెసు అభ్యర్థిచే పిటిషన్ దాఖలు

నెల్లూరు, ఏప్రిల్ 15— నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం నుంచి గత సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేసి పరాజయం పొందిన శ్రీ వేగలు కోదండరామరెడ్డి ఎన్నికైనస్వతంత్ర అభ్యర్థి శ్రీ వేమారెడ్డి వెంకటరెడ్డిపై, ఎన్నిక చెల్లనేరదని పిటిషన్ దాఖలు చేశారు.

ఇరువురి అభ్యర్థులకు 86 ఓట్లు మాత్రమే తేడా వచ్చినపట.

బ్యాలట్ పత్రాలు కొన్ని కనిపించక పోవడము, ఒక్కొక్కరివి రెండు సార్లు ఓట్లు పడడము మొదలైనవి. శ్రీ కోదండరామరెడ్డి పిటిషన్ దాఖలు చేయడానికి కారణాలని తెలియవచ్చింది.

గుంటూరుజిల్లా ఉపాధ్యాయ సమితి వార్షిక సభలు

చిలకలూరిపేట, ఏప్రిల్ 14— గుంటూరు జిల్లా ఉపాధ్యాయ సమితి వార్షిక సభలు ఈ నెల 7, 8 తేదీలలో చిలకలూరిపేట హయ్యర్ సెకండరీ స్కూలులో జరిగినవి. ఈ సందర్భంలో చిత్రకళా ప్రదర్శనం ఏర్పాటు చేయబడింది. 7 వ తేదీ ఉదయం శ్రీ మురికిపూడి సత్యనారాయణ చాండ్యులు జండా ఎగుర వేశారు. చిత్రకళా ప్రదర్శనాన్ని శ్రీ జి. గోపాలకృష్ణన్ ప్రారంభించారు.

అనంతరం డాక్టరు కొణ కృష్ణమూర్తిగారి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ గోపాలకృష్ణన్ "అమెరికా లోని సెకండరీ విద్యావిధానం" గురించి ప్రసంగించారు. 7 వ తేదీన సమితి అధ్యక్షులు శ్రీ యం. మధుసూదన ప్రసాదుగారి అధ్యక్షతన జరిగిన సభలో డాక్టరు ఆర్. యస్. ఘోష్ "ఇంగ్లీషు బోధనా విధానం"ను గురించి ప్రసంగించారు.

పలు విషయాలపై పలువురు విద్యాధికులు ప్రసంగాలు చేశారు.

తృతీయ ప్రణాళిక కాలంలో మూడు గృహనిర్మాణ పథకాల ననుసరించి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో 5.62 కోట్ల రూపాయల ఖర్చు తో పదకొండువేల ఇళ్ళను నిర్మించడానికి గుజరాత్ ప్రభుత్వం సంకల్పించినట్లు అహమ్మదాబాద్ వార్త.

శాశ్వతఉద్యోగులుగా హెల్పర్లు

కొత్తపేట బ్రాంచి విద్యుత్ పనివారల సభ విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్ 15 — ఇక్కడకు 26 కిలోమీటర్ల దూరంలో వున్న కొత్తపేటలో ఈ నెల 12 వ తేదీ సాయంత్రం జాతీయ విద్యుచ్ఛక్తి పనివారల సంఘం, కొత్తపేట బ్రాంచి సర్వసభ్య సమావేశం జరిగింది. శ్రీ కె. రామారావు అధ్యక్షత వహించారు.

గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్న హెల్పర్‌లను శాశ్వతోద్యోగులుగా గుర్తించడం విషయంలో గత అక్టోబరు 17 వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశం నిర్ణయాలను రాష్ట్ర విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజనీర్ అమలు జరపడంలేదని శ్రీ రామారావు అన్నారు.

ప్రావిడెంట్‌ఫండు, యూనిఫారం మంజూరుచేయడం, రోజు కూలి పెంచడం, సర్వీస్‌రోల్స్ ప్రారంభించడం వంటి ఉద్యోగుల కోర్కెలు నెరవేరడానికి ప్రభుత్వం సకాలంలో జోక్యం కల్పించుకొనాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

పెంజెండ్ర పాఠశాల భవన ప్రారంభోత్సవం

పెంజెండ్ర, ఏప్రిల్ 14—గుడివాడ తాలూకా పెంజెండ్ర గ్రామంలో కృష్ణాజిల్లా పరిషత్ వారు నిర్మించిన పాఠశాల నూతన భవనానికి ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామ ప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం శ్రీ వీరపనేని జనవయ్య అధ్యక్షతన మంత్రి శ్రీ శివరామ ప్రసాదుగారికి సన్మానం చేశారు ఈ సన్మాన సభలో గుడివాడ పార్లమెంటు సభ్యుడు శ్రీ మాగంటి అంకినీడు పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ కాట్రగడ్డశివరామకృష్ణయ్య స్వాగతం చెప్పారు. సభానంతరం తేనేటి విందు జరిపారు.

శ్రీ గోగినేని రామనాథం చౌదరి మృతి

రేపల్లె, ఏప్రిల్ 14—రేపల్లె న్యాయవాది శ్రీ గోగినేని రామనాథం చౌదరి బోధన్‌లో ఈ నెల 10 వ తేదీన మృతి చెందారు. వీరి మరణానికి రేపల్లె న్యాయవాద సంఘంవారు సంతాపసభ జరిపారు.

క్రీడాభిరామం :

విజయవాడలో టెన్నిస్ పోటీలు

డాక్టర్ జైరాజ్, సుబ్బారావుల విజయం

విజయవాడ, ఏప్రిల్ 15—ఇక్కడ జరుగుతున్న ఆఫీసర్స్ క్లబ్ టెన్నిస్ పోటీలు నిన్నటితో సమాప్తమైనాయి.

పురుషుల సింగిల్స్‌లో డాక్టర్ జయరాజ్ శ్రీ కె. ఆర్. కె. రెడ్డిని 6-1, 6-3 గేములతో ఓడించారు.

పురుషుల డబుల్స్‌లో డాక్టర్ జైరాజ్, శ్రీ ఎం. వి. సుబ్బారావులు శ్రీయుతులు రంగారావు, చంద్రశేఖర్‌లను 6-4, 6-4 గేములతో ఓడించి విజయం సాధించారు.

ఆంధ్రప్రదేశ్ చెడుగుడు పోటీలు

తెనాలిలో ప్రారంభం

తెనాలి, ఏప్రిల్ 15—తెనాలిలో బోసు రోడ్డు హరిహరమహాలు వారి స్థలంలో 12 వ తేదీ సాయంకాలం ద్వితీయ ఆంధ్రప్రదేశ్ చెడుగుడు పోటీలను కూచిపూడి పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కొత్తపల్లి ఉమామహేశ్వరరావు ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టర్ చంద్రమౌళి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ రావిపాటి ఆంజనేయులు స్వాగతం చెబుతూ త్వరలో ఈ చెడుగుడు పోటీలను శాశ్వతంగా నిర్వహించడానికి ఒక సంఘాన్ని రిజిష్టరు చేయించుకొనవలసిన అవసరం ఉన్నదన్నారు.

కార్యదర్శి శ్రీ ఘంటా శివరామకృష్ణయ్య వందన సమర్పణ చేశారు.

ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు

ఇథ్లెండు, ఏప్రిల్ 14— ఖమ్మం జిల్లా ఇథ్లెండు పట్టణంలో ఒక యువతి ప్రథమ కాన్పులో ఆదులోనూ ఆరవ మాసంలోనే ముగ్గురు మగ బిడ్డలను కనింది. పుట్టిన ముగ్గురు బిడ్డలు ఒకే మాదిరిగా వున్నారు.

మొదటి పిలవాడు కడుపులోనే చనిపోయాడు మిగిలిన ఇద్దరు ఒక అరగంట అనంతరం చనిపోయారు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada
Editor: Narla Venkateswara Rao